PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 99 | విజయవాడ, గురువారం 10 నవంబర్ 2022 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 10 November 2022 | Rs

11 వేల ఉద్యోగులపై మేటా వేటు

- రోడ్డున పడ్డ 13% సిబ్బంది
- కొత్త నియామకాలకు చెల్లు
- ఫేస్‌బుక్ మాతృసంస్థ నిర్ణయం

● లోపలి పేజీలో.. ●

ఫైనల్లోకి పాకిస్తాన్

- సెమీస్‌లో న్యూజిలాండ్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలుపు
- టి20 ప్రపంచకప్

● లోపలి పేజీలో.. ●

రగులుతున్న విశాఖ

ఉధృతంగా ఉక్కు పరిరక్షణ ఉద్యమం

- భారీ ర్యాలీలు.. హోరెత్తిన నినాదాలు
- అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు
- పలువురికి గాయాలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, అమరావతి బ్యూరో

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పర్యటన నేపథ్యంలో విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమం ఒక్కసారిగా ఉధృతమైంది. విశాఖ నగరమంతా బుధవారం విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అన్న నినాదాలు మారుమ్రోగాయి. విశాఖ పర్యటనలోనే స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రధాని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పెద్ద సంఖ్యలో రోడ్డెక్కారు. ఒకవైపు ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులు, మరోవైపు వివిధ ప్రజాసంఘాలు, కార్మికసంఘాలు చేపట్టిన ర్యాలీలతో విశాఖ నగరం మారుమ్రోగింది. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ, అఖిలపక్ష కార్మిక సంఘాల జెఎసి పిలుపుమేరకు స్టీల్‌ప్లాంట్ గేటు నుంచి విశాఖ నగరంలోని జివిఎంసికి బైక్ ర్యాలీని కార్మికులు చేపట్టిన బైక్‌ర్యాలీని పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. ఉదయం ఆరు గంటల నుంచే కార్మికులను ముందుకు సాగనీయకుండా బారికేడ్లు అడ్డంగా పెట్టారు.దీంతో ఉదయం 9.30 గంటల సమయంలో కార్మికులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. శాంతియుతంగా తాము బైక్ ర్యాలీ చేపడుతున్నామని, అడ్డుకోవద్దని కార్మికులు కోరారు. సెక్షన్ 30 అమల్లో ఉన్నందున ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు తెగేసి చెప్పారు. దీంతో, బైక్‌లను వదిలేసి కార్మికులు పాదయాత్రగా బయలుదేరారు. మొదటి పోలీసుల వలయాన్ని ఛేదించి ముందుకెళ్లారు. కొద్దిదూరం వెళ్లేసరికి వడ్లపూడి పెట్రోల్ వద్ద పోలీసులు మరలా వలయాన్ని ఏర్పాటు చేసి అడ్డుకోగా కార్మికులంతా అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అక్కడి నుండి కూడా ముందుకుసాగి శ్రీనగర్ డి-మార్టు వద్ద పోలీసుల రోప్‌ను ఛేదించుకొని దూసుకెళ్లారు.

కూర్మన్నపాలెం జంక్షన్‌లో కార్మికులను అడ్డుకుంటున్న పోలీసులు

గాజువాక పోలీస్ స్టేషన్ జంక్షన్ వద్దకు ర్యాలీ వచ్చే సరికే వందల సంఖ్యలో పోలీసులు బలమైన రోప్‌ల (తాళ్ల)తో ర్యాలీని అడ్డుకున్నారు. ర్యాలీ ముందు వరసలోని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ, జెఎసి నాయకుల కాళ్లపైనా, మెడపైనా రోప్‌లతో గట్టిగా నొక్కిఉంచారు. దీంతో స్టీల్‌ప్లాంట్ రిటైర్డ్ కార్మికుడు రామారావు రెండు కాళ్లకూ తీవ్ర గాయాలయ్యాయి. ఇక్కడ జరిగిన పెనుగులాటలో 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మెడపై రోప్‌తో పోలీసులు నొక్కేయడం, వెనక్కి నెట్టేయడంతో ఆయన తీవ్ర అవస్థకు గురవ్వడం కనిపించింది. 200 మందిని పోలీసులు అరెస్టు చేసి గాజువాక స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో కార్పొరేటర్

మిగతా 2లో

మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ 11, 12 తేదీల్లో రాష్ట్ర వ్యాప్త నిరసన

- వామపక్ష పార్టీల ప్రకటన
- రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపికి వైసిపి పెద్దపీట
- వైసిపి ప్లీనరీకంటే ఎక్కువ ఏర్పాట్లు

● లోపలి పేజీలో.. ●



సిజెఐగా జస్టిస్ డివై చంద్రచూడ్‌తో ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

సిజెఐగా జస్టిస్ డివై చంద్రచూడ్

- పదవీ స్వీకార వేడుకకు ప్రధాని గైర్హాజరు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భారత 50వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధనుంజయ్ యశ్వంత్ (డివై) చంద్రచూడ్ బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన పదవీ స్వీకార వేడుకలో జస్టిస్ డివై చంద్రచూడ్ చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు.

నియామక పత్రాలపై సంతకం చేసిన అనంతరం రాష్ట్రపతికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన అత్త, అక్క, బావలకు ఆయన పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు, మాజీ సిజెఐ జస్టిస్ యుయు లలిత్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు పియూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, హర్దీప్ సింగ్ పూరీ, లోక్‌సభ కాంగ్రెస్ పక్షనేత అధిర్ రంజన్ చౌదరి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తదితరులు పాల్గొన్నారు. హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమానికి గైర్హాజరు అయ్యారు.

న్యాయ వ్యవస్థపై విశ్వాసం పెంచేలా కృషి...

పదవీస్వీకార ప్రమాణం అనంతరం సుప్రీంకోర్టుకు చేరుకున్న సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ కోర్టు ఆవరణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సామాన్య ప్రజలకు సేవ చేస్తానని, సాంకేతికత, రిజిస్ట్రీ సంస్కరణలు, న్యాయపరమైన సంస్కరణలను రాబోయే రోజుల్లో దేశ ప్రజలు చూస్తారని ఆయన అన్నారు. ఇది తనకు లభించిన గొప్ప అవకాశమని, గొప్ప బాధ్యతని, కేవలం మాటల ద్వారానే కాకుండా నా పని ద్వారా కూడా న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఒత్తిడి తగ్గించేందుకు ప్రయత్నిస్తా..

కేసుల వాదనలకు సంబంధించిన వ్యవహారాల్లో న్యాయవాదులపై ఒత్తిడి లేకుండా సజావుగా కోర్టు వ్యవహారాలు సాగేలా కృషి చేస్తానని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. బార్ సభ్యులతో సహా ప్రతి ఒక్కరికీ కోర్టు వ్యవహాలు ఒత్తిడి కలిగించకుండా ప్రయత్నిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం న్యాయవాదులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

తండ్రీ, తనయుడి రికార్డు

దేశ న్యాయ చరిత్రలో జస్టిస్ డివై చంద్రచూడ్ పదవీస్వీకార ప్రమాణం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోనుంది. భారత ప్రధాన న్యాయమూర్తి పదవిని అధిష్టించిన తొలి తండ్రీ, తనయుడి ద్వయంగా సరికొత్త రికార్డు నమోదైంది. జస్టిస్ డివై చంద్రచూడ్ తండ్రి జస్టిస్ యశ్వంత్ విష్ణు (వైవి) చంద్రచూడ్ 1978 ఫిబ్రవరి 22 నుంచి 1985 జులై 11 వరకు సుప్రీంకోర్టు 16వ ప్రధానన్యాయమూర్తిగా పనిచేశారు. 44 ఏళ్ల తర్వాత ఆయన తనయుడు జస్టిస్ డివై చంద్రచూడ్ తండ్రి నిర్వహించిన పదవిని అధిష్టించడం విశేషం. ఇప్పటి వరకు ఎక్కువ కాలం సిజెఐగా బాధ్యతల చేపట్టిన రికార్డు కూడా జస్టిస్ వైవి చంద్రచూడ్ పేరిట ఉంది.

'ఇడబ్ల్యుఎస్'ను సమీక్షించండి

- పేదలకు లబ్ధి చేకూర్చండి
- సిపిఎం పొలిట్‌బ్యూరో

ఇండియా న్యూస్ నెట్‌వర్క్ (ఐఎన్‌ఎన్) - న్యూఢిల్లీ

ఆర్థికంగా బలహీన వర్గాల (ఇడబ్ల్యుఎస్)కు రిజర్వేషన్ల కల్పనపై సుప్రీంకోర్టు భిన్నాభిప్రాయాలతో తీర్పు ఇవ్వడం పట్ల సిపిఎం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఎం పొలిట్‌బ్యూరో బుధవారం విడుదల చేసిన ప్రకటనలో విద్య, ఉద్యోగాల్లో ఇడబ్ల్యుఎస్‌లకు రిజర్వేషన్లను సిపిఎం వ్యతిరేకించడం లేదని తెలిపింది. అదే సమయంలో సుప్రీకోర్టు తీర్పు కొన్ని ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తిందని, వాటికి పరిష్కరించాల్సిఉందని పేర్కొంది.

ఇడబ్ల్యుఎస్‌ను నిర్వచించే ప్రమాణాలను సిపిఎం ఎప్పుడూ ప్రశ్నిస్తూనే ఉందని తెలిపింది. దాదాపు రూ. 8లక్షల వార్షిక ఆదాయం, 5 ఎకరాల వ్యవసాయ భూమి, 1000 చదరపు అడుగుల నివాస భూమి, మునిసిపాలిటీలో 100 చదరపు గజాల రెసిడెన్షియల్ ఫ్లాట్‌ను ఇడబ్ల్యుఎస్ కింద రిజర్వేషన్లు పొందడానికి పరిమితులుగా నిర్ణయించారని తెలిపారు. దీనివల్ల అనర్హులు పలువురు లబ్ధి పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆచరణలో ఈ పరిమితులు నిజమైన పేదలకు వ్యతిరేకంగా మారే ప్రమాదం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. నిజమైన పేదలకు లబ్ధి చేకూర్చేలా ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల విధానాన్ని రూపొందించాలనికోరారు.

అమెరికాలో లెఫ్టినెంట్ గవర్నర్‌గా తెలుగు మహిళ

వాషింగ్టన్: అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ప్రవాస తెలుగు మహిళ చరిత్ర లిఖించారు. మేరీలాండ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా అరుణా మిల్లర్ ఎన్నికయ్యారు. డెమొక్రటిక్ అభ్యర్థిగా పోటీ చేసిన అరుణ తన గెలుపుతో మేరీల్యాండ్‌కు తొలి వలసదారు లెఫ్టినెంట్ గవర్నర్‌గా రికార్డులెక్కారు. అమెరికా రాష్ట్రాల్లో గవర్నర్ తర్వాత అత్యున్నత హోదాలో లెఫ్టినెంట్ గవర్నర్ ఉంటారు. ఒకవేళ గవర్నర్ సరైన రీతిలో విధులు నిర్వర్తించలేని సమయంలో లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఆ బాధ్యతలు అప్పగిస్తారు. అరుణా మిల్లర్ 1964 నవంబర్ 6న హైదరాబాద్‌లో జన్మించారు. 1972లో ఆమె కుటుంబం అమెరికాకు వలస వెళ్లింది. అరుణా న్యూయార్క్‌లో పెరిగారు. మిస్సోరి యూనివర్శిటీ నుంచి సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. కాలిఫోర్నియా, వర్జీనియా, హవైల్లో ట్రాన్స్‌పోర్టు ఇంజనీర్‌గా పనిచేశారు. 1990 నుంచి మేరీలాండ్‌లో ఉంటున్నారు. 2000లో అమెరికా సిటిజన్‌గా మారారు.

నేపాల్‌లో భూకంపం

- ఆరుగురి మృతి
- ఉత్తర భారతంలోనూ ప్రకంపనలు

న్యూఢిల్లీ : నేపాల్‌లోని పశ్చిమ ప్రాంతంలో బుధవారం సంభవించిన భూకంపం ధాటికి ఆరుగురు మరణించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున వచ్చిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.3గా నమోదయింది. నేపాల్‌లోని దోటి జిల్లాలోని ఖప్తాడ్ నేషనల్ పార్క్ వద్ద 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రంగా తెల్లవారుజామున 2.12 గంటలకు భూకంపం సంభవించినట్లు న్యూఢిల్లీ నేషనల్ సిస్మోలాజికల్ సెంటర్ తెలిపింది. నేపాల్‌లో గత 5 గంటల్లోనే ఇది రెండో భూకంపం కావడం విశేషం. అంతకుముందు మంగళవారం రాత్రి 8.52 గంటల సమయంలో 4.9 తీవ్రతతో భూమి కంపించింది.

నేపాల్‌లో వచ్చిన భూకంపం ప్రభావంతో ఉత్తర భారతంలోనూ భూ ప్రకంపనలు సంభవించాయి. ఢిల్లీ, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈ ప్రకంపనలు వచ్చాయి. దీంతో ఏం జరుగుతుందో తెలియక ప్రజలు ఒక్కసారిగా భయాందోళనలతో ఇళ్లలో నుంచి రోడ్లపైకి చేరుకున్నారు.

సిపిఎం నుండి జమలయ్య బహిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తీవ్రమైన అవినీతి, ఆర్థిక అవకతవకలకు పాల్పడటంతో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. జమలయ్యను పార్టీ నుండి బహిష్కరించారు. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి. జమలయ్య తీవ్రమైన అవినీతి, ఆర్థిక అవకతవకలకు పాల్పడినందున సిపిఎం ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరిస్తున్నాం.' అని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

పత్తి రైతుకు గులాబీ గుబులు

- ఇతర తెగుళ్లూ విజృంభణ
- లక్షల ఎకరాలపై దాడి
- పంట నష్టం అపారం

● లోపలి పేజీలో.. ●

యూనివర్శిటీల ఛాన్సలర్‌గా విద్యారంగ నిపుణులు

ఆర్డినెన్స్ జారీకి కేరళ కేబినెట్ నిర్ణయం

తిరువనంతపురం: విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్‌గా ఉన్నత అర్హతలున్న విద్యారంగ నిపుణులను నియమించాలని కేరళ ప్రభుత్వం నిర్ణయించింది. బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆర్డినెన్స్‌ను రూపొందించి గవర్నర్ ఆమోదానికి పంపాలని మంత్రిమండలి నిర్ణయించింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రంలోని 14 విశ్వవిద్యాలయాలకు గవర్నర్ ఛాన్సలర్‌గా ఉన్న సంగతి తెలిసిందే. ప్రతిపాదిత ఆర్డినెన్స్‌తో గవర్నర్ ఛాన్సలర్‌గా ఉండాలన్న నిబంధనలు పూర్తిగా రద్దు కానున్నాయి. గవర్నర్ స్థానంలో విద్యారంగ నిపుణులకు ఆ బాధ్యతలు నిర్వహించే అవకాశం దక్కనుంది. 'ఛాన్సలర్ పదవికి సంబంధించి విశ్వవిద్యాలయాల నిబంధనలను మార్చడానికి ఆర్డినెన్స్‌ను ఉద్దేశించాం. కేరళలోని 14 విశ్వవిద్యాలయాలకు గవర్నర్‌ను ఎక్స్ ఆఫీషియో చాన్సలర్‌గా పేర్కొనే నిబంధనను ఆర్డినెన్స్‌తో తొలగిస్తున్నాం.' అని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక ప్రకటన పేర్కొంది. జస్టిస్ పూంచి కమిటీ చేసిన సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రాజ్యాంగ బద్ధమైన బాధ్యతలు నిర్వహించే గవర్నర్ విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్లుగా ఉండటం సబబుకాదని జస్టిస్ పూంచి కమిటీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఛాన్సలర్ల బాధ్యతలను గవర్నర్ల నుండి తప్పించాలన్న అభిప్రాయాన్ని కూడా ఈ కమిటీ వ్యక్తం చేసింది. ఉన్నత విద్యారంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఆ లక్ష్యాల అమలుకోసం పూంచి కమిటీ సిఫార్సులను అమలు చేసి, ఛాన్సలర్లుగా గవర్నర్ల స్థానంలో విద్యారంగ నిపుణులను నియమించాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం వివరించింది. ఉన్నత విద్యాసంస్థలన్నింటిని 'సెంటర్ ఆఫ్ అకడమిక్ ఎక్సలెన్స్‌'గా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ లక్ష్య సాధనకు తాజా నిర్ణయం దోహద పడుతుందన్న అభిప్రాయాన్ని మంత్రిమండలి వ్యక్తం చేసింది. ప్రభుత్వం ప్రతిపాదించిన ఆర్డినెన్స్‌పై సంతకం చేయడం ద్వారా గవర్నర్ తన రాజ్యాంగ బాధ్యతలకు అనుగుణంగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నట్లు కేరళ ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్. బిందు తెలిపారు.

నిండా ముంచుతున్న నకిలీలు

- ముందస్తు చర్యల్లో ప్రభుత్వం విఫలం
- యథేచ్ఛగా నకిలీ విత్తనాలను అంటగడుతున్న కంపెనీలు
- ఏటా నష్టపోతున్న రైతులు

ప్రజాశక్తి- యంత్రాంగం

నకిలీ విత్తనాలు రైతులను నిండా ముంచుతున్నాయి. ఏటా ఈ విధంగా జరుగుతున్నా ముందుస్తు నివారణ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. నకిలీ విత్తనాలు అంటగట్టిన కంపెనీల నుంచి పరిహారం ఇప్పించడంలోనూ, బాధితులను పూర్తి స్థాయిలో ఆదుకోవడంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. దీంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. బాధితుల్లో అత్యధికమంది పత్తి రైతులు ఉన్నారు. మిర్చి, వరి రైతులు కూడా నకిలీ విత్తనాల బారిన పడ్డారు. గతేడాది క్వింటాలు పత్తికి రూ.12,500 ధర వరకూ పలికింది. దీంతో, ఈ ఏడాది పత్తి సాగు వైపు రైతులు మొగ్గు చూపారు. ఇదే అదునుగా కొన్ని కంపెనీలు కల్తీ విత్తనాలను యథేచ్ఛగా అమ్మి సొమ్ము చేసుకున్నాయి. విత్తనాల నాటిన తర్వాత రెండు నెలలకు కాపు ఏపుగా పెరిగినా పూత, పిందే లేకపోవడం, ఎటువంటి దిగుబడి వచ్చే పరిస్థితి కనిపించకపోవడంతో నష్టపోయామని రైతులు గుర్తించారు. ఏప్రిల్ నుంచే వ్యవసాయాధికారులు విత్తన శుద్ధి కేంద్రాల్లో తనిఖీలు చేయాల్సి ఉండగా ఆ ఊసే లేకుండాపోయింది. జిల్లాల పునర్విభజన వల్ల సిబ్బంది కొరత ఉందని సాకుగా చెబుతున్నారు. వ్యవసాయ శాఖ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎటువంటి తనిఖీలూ చేపట్టడం లేదు. పలు విత్త కంపెనీలను నిషేధించినట్లు ప్రభుత్వం ప్రకటించినా అవే కంపెనీలు వేరే పేరుతో విక్రయాలు చేశాయి. కొన్ని కంపెనీలు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి.

ఆదోనిలో దిగుబడిలేని పత్తి మొక్కలతో విత్తన దుకాణం ముందు ధర్నా చేస్తున్న రైతులు (ఫైల్ ఫొటో)

-కర్నూలు జిల్లాలో పత్తి సాధారణ సాగు విస్తీర్ణం 6.11 లక్షల ఎకరాలు కాగా ఈ ఏడాది 6.46 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఎకరానికి ఏడు క్వింటాలు దిగుబడి రావాలి. ఐదు లక్షల ఎకరాల్లోపైగా ఎకరాకు ఒక క్వింటాలు చొప్పున కూడా దిగుబడి రాలేదు. ప్రధానంగా పత్తి సాగు ఎక్కువగా ఉన్న 16 మండలాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఈ మండలాల్లోని రైతులు సూపర్ కాటన్, జంగి, ఆదిత్య, అఖిర, తడాకా, సూపర్, వింధ్య, లయన్, స్టాలిన్, 3228, కిలాడీ, 429 సూర్య, బిగ్‌బాస్, రాధిక, బిజీ-2 వంటి 30 రకాల కంపెనీల విత్తనాలు వేశారు. గతేడాది ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లోని 1,889 మంది

మిగతా 2లో

రాష్ట్రంలో 3.98 కోట్ల మంది ఓటర్లు

- జనవరి 5న తుది ఓటర్ల జాబితా ప్రచురణ
- గతేడాదితో పోలిస్తే తగ్గిన 8,82,366 ఓటర్లు
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్‌మీనా



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 3,98,54,093మంది ఓటర్లు ఉన్నారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాను బుధవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పురుష ఓటర్లు 1,96,49,849మంది కాగా, మహిళా ఓటర్లు 2,01,32,271మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 3,858మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

వీరితో పాటు సర్వీసు ఎలక్టోరల్స్ పురుషులు 65,765మంది, మహిళలు2,350మంది ఉన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18-19 ఏళ్ల వయస్సున్న ఓటర్ల సంఖ్య 68,115మంది అని తెలిపారు. వివిధ కారణాలతో 10,52,326మంది ఓటర్లను జాబితానుంచి ఎన్నికల కమిషన్ తొలగించిందన్నారు. ఇందులో డూప్లికేట్ ఓటర్లు, మృతులు, ఒకేపేరుతో వేర్వేరు చోట్ల నమోదైన ఓటర్లును ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా గుర్తించి తొలగించినట్లు తెలిపారు. . గత ఏడాది ఓటర్ల జాబితాతో పోలిస్తే 8,82,366 మంది ఓటర్లు తగ్గారని తెలిపారు. 2023 జనవరి 5న తుది ఓటర్ల .జాబితా ప్రచురణ ఉంటుందని, డిసెంబరు 8వరకు క్లెమ్స్, అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. నిరాశ్రయులకు ఓటరు కార్డు ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు. 2023 జనవరి నాటికి 18 ఏళ్లు నిండే ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదయ్యేందుకు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఆధార్ అనుసంధానం తప్పనిసరి కాదు:

ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం తప్పనిసరిచేయడం లేదని, అయితే ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం ప్రక్రియ

మిగతా 2లో

జగన్ తీరుతో పులివెందులకూ చెడ్డపేరు

- టిడిపి అధినేత చంద్రబాబు

● లోపలి పేజీలో.. ●

తిరుపతిలో ఐదుగురు విద్యార్థులు అదృశ్యం

- ప్రత్యేక టీం ద్వారా గాలింపు చర్యలు

● లోపలి పేజీలో.. ●

భారత్‌కు నీరవ్ మోడీ..!

- బ్రిటన్ హైకోర్టు తీర్పు

శబరిమలకు ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శబరిమలకు ఈనెల 18, 25, 19, 26 తేదీల్లో ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ట్రైన్ నెంబరు 07119 తేదీల్లో నరసాపూర్- కొట్టాయం మధ్య , 07120 కొట్టాయం-నరసాపూర్ మధ్య ట్రైన్లు నడుస్తాయన్నారు. ఈ రైళ్లు పాలకొల్లు, భీమవరం, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల,చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్‌పడి, జోలార్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాలక్కడ్, త్రిశూర్ ఆలువ, ఎర్నాకుళం వరకు నడుస్తాయని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ఫొటోలు, వివరాలు వెల్లడించడం బాలల హక్కుల ఉల్లంఘనే

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బాలలపై లైంగిక వేధింపులు, దాడులు, అసాంఘీక కార్యకలాపాలు జరిగినప్పుడు సంబంధిత బాలలకు సంబంధించిన ఫోటోలను, వివరాలను వెల్లడించడం కచ్చితంగా బాలల హక్కులను ఉల్లంఘించడమేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు బాలల పేర్లు, ఫొటోలు, లేదా వారి తల్లితండ్రుల పేర్లు, పాఠశాల వివరాలు, అడ్రస్‌లను బహిరంగంగా తెలియజేస్తున్నారని, ఇలా చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. దాడులకు గురైన వారితో పాటు ఒక కేసులో సాక్షిగా వుండే బాలల వివరాలను కూడా గోప్యంగా ఉంచాల్సిందిగా చట్టం చెబుతోందని తెలిపారు. పత్రికలు, వార్తా ఛానళ్లు, సోషల్ మీడియా సంస్థలు ఈ అంశాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని తెలిపారు.

రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు : మంత్రి జోగి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చాక 31 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలను ఇచ్చామని, 20 లక్షల మందికి ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తెలిపారు. టిడిపి ప్రభుత్వ హాయంలో ఒక్కరికైనా ఇంటి స్థలమిచ్చారా అని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. బుధవారం నాడు తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ పక్క రాష్ట్రంలో వుంటూ జగన్ ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో గృహనిర్మాణ పనుల పురోగతిపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఇచ్చినా ప్రత్యక్షంగా చూపుతానని అన్నారు.

రైతుల పేరెత్తే అర్హత జగన్‌కు లేదు : సోమిరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతుల పేరెత్తే అర్హత జగన్‌కు లేదని టిడిపి మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ధాన్యం, ఆక్వా సాగు చేసే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విలేకరుల సమావేశంలో తెలిపారు. వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌లో 30 శాతం మాత్రమే ఖర్చు పెడుతున్నారని పేర్కొన్నారు. ధాన్యాన్ని మద్దతు ధరకు కొనే పరిస్థితి కూడా లేదన్నారు. జగన్ తన సొంత సామాజిక వర్గాన్ని పెంచి పోషిస్తున్నారని టిడిపి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ విమర్శించారు. కులపిచ్చితో 800 నామినేటెడ్ పోస్టులను తన సొంత సామాజిక వర్గానికి ఇచ్చుకున్నారని విమర్శించారు.

జగనన్న కాలనీల పేరిట వైసిపి దోపిడి : నాదెండ్ల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగనన్న కాలనీల పేరుతో వైసిపి నేతలు దోచుకుంటున్నారని, ఇదో అతిపెద్ద స్కామ్ అని జనసేన రాజకీయవ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. భూమి కొనుగోలు, మౌలిక వసతులు పేరిట వేల కోట్లు అవినీతి చేశారన్నారు. హైదరాబాద్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాకు వీడియో సందేశం పంపారు. జగనన్న కాలనీల పేరుతో పేదవాడికి జరిగిన అన్యాయాన్ని ప్రపంచానికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పార్టీ అధ్యక్షుని ఆదేశాలతో ఈ నెల 12, 13, 14 తేదీల్లో 'జగనన్న ఇళ్లు- పేదందరికీ కన్నీళ్లు' పేరుతో కార్యక్రమం చేపట్టనున్నట్లు నాదెండ్ల తెలిపారు.

మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ

11, 12 తేదీల్లో రాష్ట్ర వ్యాప్త నిరసన

- వామపక్ష పార్టీల ప్రకటన
- రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపికి వైసిపి పెద్దపీట
- వైసిపి ప్లీనరీకంటే ఎక్కువ ఏర్పాట్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రానికి న్యాయం చేయకపోగా పదే పదే అన్యాయం చేస్తున్న ప్రధాని మోడీ పర్యటనకు నిరసనగా ఈ నెల 11, 12 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నల్ల జెండాలతో నిరసనలు వ్యక్తం చేయనున్నట్లు వామపక్ష పార్టీల నాయకులు ప్రకటించారు. బుధవారం ఉదయం విజయవాడలో సిపిఐఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్‌బాబు అధ్యక్షతన వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం తరుపున రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, న్యూడెమొక్రసీ నాయకులు పోలారి, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు హరినాథ్, ఎంసిపిఐయు నాయకులు ఖాదర్‌భాషా, ఎస్‌యుసిఐ నాయకులు బిఎస్ అమర్‌నాథ్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరుకాలేకపోయిన ఆర్‌ఎస్‌పి, ఫార్వార్డ్‌బ్లాక్, న్యూడెమొక్రసీ నాయకులు కూడా ఆమోదం తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా వైఎస్‌ఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు. ప్రజలకు ద్రోహం చేసిన బిజెపికి పెద్దపీట వేసి, మోడీకి ఆహ్వానం పలికేందుకు జన సమీకరణ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఒకవైపు బిజెపి నాయకులు తామే ఆహ్వానం పలుకుతామని చెబుతుంటే వారికంటే ముందే వైసిపి నాయకులు ఉత్తరాంధ్ర జిల్లాల నుండి జనసమీకరణ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఇంతవరకు హోదా ఇవ్వలేదని, విభజన హామీలు నెరవేర్చలేదని, రైల్వేజోన్ ఏర్పాటు చేయలేదని అయినా ప్రధానికి పెద్దపీట ఎందుకు వేస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. సుజల స్రవంతి పనులు జరగడం లేదని, పోలవరం ప్రాజెక్టు పరిధిలో గిరిజనుల గ్రామాలు మునిగిపోతుంటే పట్టించుకోలేదని, పునరావాస నిధులు ఇవ్వకుండా వారికి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. విశాఖ స్టీలు ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే ఇంతవరకు కేంద్రం స్పందించలేదని విమర్శించారు. ప్రధాని మోడీ పర్యటనను స్వాగతించడమంటే స్టీలు ప్లాంటు అమ్మకాన్ని ఆమోదిస్తున్నారా? అనేదన్నా వైసిపి నాయకులు స్పష్టం చేయాలన్నారు. 700 రోజులుగా ప్లాంటు ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చేస్తుంటే కనీసం స్పందనలేదని, నిరసన వ్యక్తం చేసేందుకూ అవకాశం ఇవ్వడం లేదని తెలిపారు. అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి మరలా అడ్డుకుంటున్నారని, నిరసన అనే పదం వినపడితేనే రాత్రికి రాత్రి పోలీసులు నాయకుల ఇళ్లముందు వాలిపోతున్నారని, నోటీసులు ఇస్తున్నారని తెలిపారు. సమస్యలపై నోరెత్తే కనీస హక్కు లేకుండా చేశారని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలోనూ, స్టీలు ప్లాంటు అమ్మకం విషయంలోనూ వైసిపి పాలకులు పైకి ఒకటి చెబుతూ మరొకటి చేస్తున్నారని అన్నారు. కడప స్టీలు ఫ్యాక్టరీ అతీగతి లేదని, పోర్టులు ముందుకెళ్లడం లేదని, ప్రాజెక్టుల పనులు సాగడం లేదని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని వైసిపి నాయకులు ప్రధానిని ఈ అంశాలపై ప్రశ్నించాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాని పర్యటనను వైసిపి నాయకులు వారి పార్టీ ప్లీనరీకన్నా ఎక్కువగా చూస్తున్నారని, ఇదెక్కడి చోద్యమో అర్థం కావడం లేదని అన్నారు. 25 మంది ఎంపిలను ఇస్తే హోదాను తీసుకొస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి కనీసం ప్రధానిని ప్రశ్నించేపని కూడా చేయడం లేదని విమర్శించారు. ఉక్కు ఫ్యాక్టరీని కాపాడాలని బైక్ ర్యాలీ చేస్తున్న కార్మికులను అరెస్టు చేయడం సరికాదని వివరించారు. మోడీ పర్యటన నేపథ్యంలో పాఠశాలలకు సెలవు ప్రకటించడం, కార్యక్రమం విజయవంతం చేయాలని ఉద్యోగులందరినీ పురమాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో మోడీ పర్యటనకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని వామపక్షాలు నిర్ణయించామని, రాష్ట్రాభివృద్ధిని కోరుకునే అన్ని రాజకీయ పార్టీలు ఈ కార్యక్రమంలో కలిసి రావాలని కోరారు.

జీతాలిచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా?

- టిడిపి ఎమ్మెల్సీ అశోక్ బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు, ఆర్టీసీకి చెందిన 13 లక్షల మందికి ప్రభుత్వం సక్రమంగా వేతనాలు చెల్లించినట్లు నిరూపిస్తే తాను తన పదవికి రాజీనామా చేస్తానని టిడిపి నేత, ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు పేర్కొన్నారు. టిడిపి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 9 వరకు 30 శాతం మందికి ఇంతవరకు జీతాలు రాలేదని తెలిపారు. పోలీస్, ఆరోగ్య శాఖ తప్ప టీచర్లకు, మున్సిపల్, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులకు ఇంతవరకు పెన్షన్లు కూడా రాలేదన్నారు. ఎప్పుడొస్తాయో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజనా ఖాళీ అయిందని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 3 నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. ఉద్యోగులకు కూడా జీతాలు ఇవ్వలేని గడ్డుస్థితిలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఉందని, ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జగన్ తీరుతో పులివెందులకూ చెడ్డపేరు

టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి జగన్ పాలనా తీరు, విద్వేష రాజకీయాల కారణంగా పులివెందులకూ చెడ్డపేరు తెస్తున్నారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. నియోజక వర్గ ఇన్‌చార్జ్‌ల సమీక్షలో భాగంగా బుధవారం పులివెందుల, వెంకటగిరి, నూజివీడు, తుని, పాడేరు, పాలకొండ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లతో టిడిపి కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. వివేకా కేసులో స్వయంగా సిఎం దోషులను కాపాడడం స్థానిక ప్రజలకు మింగుడు పడడం లేదని పేర్కొన్నారు. సమీక్షల అనంతరం కూడా కొందరు నేతలు యాక్టివ్ అవ్వలేదని తన దృష్టికి వచ్చిందని, అటువంటి నేతల విషయంలో త్వరలో నిర్ణయాలు ఉంటాయని తెలిపారు.

టిడిపిలో చేరిన ఆచంట దళిత నేతలు

ఆచంట నియోజకవర్గానికి చెందిన దళిత నేత చిర్రా బాలాజీ తన అనుచరులతో కలిసి చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా కప్పి చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపికి వ్యతిరేకంగా పోరాడటానికి అన్ని వర్గాలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, మాజీమంత్రి పితాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'గ్రీన్‌కో' రైతులకు చట్టంప్రకారంప్యాకేజి ఇవ్వాలి

- సిఎంకు మాజీ ఎంపి మధు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురంలో గ్రీన్‌కో కంపెనీ భూములు కోల్పోతున్న రైతులకు, పేదలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం మరియు పునరావాసం హైకోర్టు పిల్ 109/16, జిఓనెంబర్ 350 ఎపి ఆర్ అండ్ ఆర్ చట్టం ప్రకారం ప్యాకేజి ఇవ్వాలని సిపిఎం మాజీ ఎంపి పి.మధు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి బుధవారం లేఖ రాశారు. నంద్యాల జిల్లా గుమ్మితం తాండ గ్రామాల పరిధిలో సుమారు 6000 ఎకరాలలో గ్రీన్‌కో కంపెనీ సోలార్, పవనపునరుత్పాదక జలవిద్యుత్ (ఐఆర్‌ఎపి) ప్రాజెక్టు నిర్మిస్తున్నారని, ప్రాజెక్టు నిర్మాణం కొరకు పిన్నాపురం గ్రామానికి సంబంధించిన సుమారు 5000 ఎకరాలు, కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం గుమ్మితం తాండ గ్రామానికి సంబంధించిన ఐదు వందల ఎకారల భూములు గ్రీన్‌కో కంపెనీ 2019వ సంవత్సరం నుండి స్వాధీనం చేసుకుంటూ వస్తోందని తెలిపారు. భూములు కోల్పోయిన పిన్నాపురం గ్రామ రైతులకు, గుమ్మితం తాండ రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం పూర్తిగా ఇవ్వలేదని, పునరావాసం కల్పించలేదని తెలిపారు. కొందరు రైతులు భూములను కంపెనీకి ఇవ్వనిరాకరించినా ఆ భూములనూ స్వాధీనం చేసుకున్నారని వివరించారు. పిన్నాపురం గ్రామంలో సుమారు 6000 ఎకరాల భూమిలో సుమారు 2050 ఎకరాలు రైతుల పట్టా భూములు కాగా 1500 ఎకరాలు తరతరాలుగా పేదల సాగులో ఉన్న ప్రభుత్వ భూములు ఉన్నాయి.

పిన్నాపురం గ్రామంలో 450 కుటుంబాలకు సంబంధించిన రైతులు దశాబ్ధాలుగా సాగు చేసుకుని జీవిస్తున్నారు. సుమారు రెండు వేల ఎకరాల ఫారెస్ట్ భూముల్లో పదివేల గొర్రెలు, మేకలు అలాగే వెయ్యికి పైగా ఆవులు, గేదెలు మేతకు వినియోగించుకుని రైతులు జీవిస్తున్నారని పేర్కొన్నారు. గ్రీన్‌కో కంపెనీ (ఐఆర్‌ఏపి) ఫారెస్ట్ భూమిని స్వాధీనం చేసుకుందని, ఇది మొత్తం గ్రామంలో రైతులు, కూలీలు, వృత్తిదారులు ఉపాధి కోల్పోవడానికి దారితీసిందని పేర్కొన్నారు. గ్రీన్‌కో కంపెనీ చేపట్టిన సోలార్, పవన, పునరుత్పాదక జలవిద్యుత్ పరిశ్రమ నిర్మాణం పూర్తి అయితే పిన్నాపురం గ్రామంలో కేవలం 50 ఎకరాల భూమి మాత్రమే మిగులుతుందని వివరించారు. బ్లాస్టింగ్‌తో మట్టి మిద్దెలు బీటలు వారాయని, గ్రామ ప్రజలు నిద్ర లేని రాత్రులు గడపాల్సి వస్తున్నదని తెలిపారు. అమాయకులైన రైతులను మధ్య దళారీలతో అదిరించి, బెదిరించి లొంగదీసుకుని ఎంతోకొంత ముట్టజెప్పి గ్రీన్‌కో కంపెనీ వారు రైతుల నుండి బలవంతంగా చేయించుకున్న రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయాలని కోరారు. 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలి. 2013 చట్టం గౌరవ హైకోర్టు పిల్ నెంబరు 191/16లో ఇచ్చిన ఆదేశాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు భూమి అమ్మడానికి నిరాకరించిన రైతుల పట్టా భూములకు నష్టపరిహారం వెంటనే పరిష్కరించాలి. గ్రీన్‌కో ఏర్పాటు చేస్తున్న ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఎకరాకు 20 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. భూమి లేని పేదలు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, చిన్న వ్యాపారులకు 2013 భూసేకరణ చట్టం జివో నెంబర్ 350 ప్రకారం సత్యసాయి జిల్లా పాలసముద్రంలో అమలు చేసిన పునరావాస ప్యాకేజి అమలు చేయాలని కోరారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పరిహారం అందే వరకూ ప్రాజెక్టు పనులు నిలిపేయాలని కోరారు.

రగులుతున్న విశాఖ

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ బి.గంగారావు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.అయోధ్యరాం, ఆదినారాయణ, వైటి.దాస్, కెఎస్‌ఎన్, వరసాల శ్రీనివాసరావు, నీరుకొండ రామచంద్రరావు తదితరులు ఉన్నారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ ఉద్యమంపై ప్రభుత్వం, పోలీసులు కక్షపూరితంగా వ్యవహరిస్తుండడం తగదని కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యాన విశాఖ నగరంలో భారీ ర్యాలీ

'విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపండి' అంటూ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిఆర్‌ఎం కార్యాలయం నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ జరిగిన సభలో అఖిలపక్ష కార్మిక సంఘాల జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ చేయరాదనేది తెలుగు ప్రజల ఆకాంక్షని తెలిపారు. దీనికి విలువనిచ్చి ప్రైవేటీకరణ చేయడం లేదని ఈ నెల 12న విశాఖలో జరిగే కార్యక్రమాల్లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇతర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ప్రైవేటీకరించబోమని ప్రకటించాలని కోరారు.

అరెస్టులు అక్రమం : సిపిఎం

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన బైక్ ర్యాలీని అడ్డుకొని అరెస్టులకు పాల్పడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించి నిర్బంధానికి పూనుకోవడం సరైంది కాదని ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను బిజెపి మినహా మిగతా అన్ని పార్టీలూ వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. ప్రైవేటీకరణ వద్దని రాష్ట్ర అసెంబ్లీ తీర్మాణం చేసిన తరువాత ఇప్పుడు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మికులపై నిర్బంధం ప్రయోగించడం వైసిపి రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రానికి తలమానికమైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మకూడదని 636 రోజులుగా కార్మికులు ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా విశాఖలోని కూర్మన్నపాలెం నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ప్రశాంతంగా బైక్ ర్యాలీ చేపట్టారని, దీనిని పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ర్యాలీకి అనుమతినిచ్చి ఇప్పుడు రద్దు చేయడం అప్రజాస్వామికమని తెలిపారు. ప్రధాని విశాఖ పర్యటన సందర్భంగా కార్మికుల పక్షాన విశాఖ ఉక్కుపై ప్రకటన చేసేలా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావల్సిందిపోయి, కేంద్రానికి వత్తాసు పలకడం గర్హనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన బాధ్యత గుర్తెరిగి విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం కార్మికులకు అండగా నిలవాలని, ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కు తీసుకునేలా ఈ పర్యటన సందర్భంగా ప్రధానిపై ఒత్తిడి తేవాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

నిండా ముంచుతున్న నకిలీలు

(మొదటి పేజీ తరువాయి)

రైతులు 7,258 ఎకరాల్లో జాదూ విత్తనాలను సాగు చేసి నష్టపోయారు. బాధిత రైతులకు సంబంధిత కంపెనీ నుంచి పరిహారం ఇప్పిస్తామని వ్యవసాయ శాఖాధికారులు ప్రకటించారు. పరిహారం ఇవ్వకుండా కోర్టును జాదూ కంపెనీ ఆశ్రయించింది. నకిలీ పత్తి విత్తనాల కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రైతులు పలు దఫాలుగా ఆందోళనలు నిర్వహించారు. గురువారం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు..

- అనంతపురం జిల్లా తాడిపత్రి, యాడికి, పామిడి మండలాల్లో అకిర సీడ్స్, తులసి కంపెనీ నకిలీ పత్తి విత్తనాల వల్ల రైతులు నష్టపోయారు. పూత రానందున దిగుబడి వచ్చే అవకాశం లేదని చెప్తున్నారు. నకిలీ విత్తనాలను అంటగట్టిన అకిరా కంపెనీపై కేసు నమోదు చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఇటీవల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పామిడి మండలం కొట్టాలపల్లిలోనూ రైతులు నకిలీ పత్తి విత్తనాలతో నష్టపోయారు.
- తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని వేనుబాకం గ్రామంలో వరి నకిలీ విత్తనాలతో దాదాపు వంద మంది రైతులు నష్టపోయారు. నాయుడుపేటలోని శ్రీ వెంకటేశ్వర సీడ్స్ దుకాణంలో 555 వరి రకం విత్తనాలు దాదాపు 500 బస్తాలు కొనుగోలు వేసి నారు వేశారు. నారుమళ్లను పరిశీలించగా విత్తనాలు నాసిరకమైనవి తేలడంతో దుకాణదారుని నిలదీసినా ఫలితం లేకపోవడంతో వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.
- ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం, తిరువూరు మండలాల్లోని నారికంపాడు, వినగడప, లింగాల, ఎరుకపాడు గ్రామాల్లో నకిలీ మిర్చి నారు వల్ల రైతులు నష్టపోయారు. ఎకరానికి లక్ష రూపాయల చొప్పున పెట్టుబడి పెట్టి సాగు చేసినా కనీసంగా ఒక క్వింటాలు కూడా దిగుబడి వచ్చే పరిస్థితిలేదని వాపోతున్నారు. చందర్లపాడు మండలం కొడవటికల్లు, చందర్లపాడు, పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాల్లో 600 ఎకరాల్లో కల్తీ పత్తి విత్తనాల వల్ల రైతులు నష్టపోయారు. ఎకరానికి రూ.35 వేలు పెట్టుబడి పెట్టామని, ఎకరాకు రెండు క్వింటాళ్లుచొప్పున కూడా దిగుబడి రావడం లేదని తెలిపారు.
- పల్నాడు జిల్లా అచ్చంపేట మండలంలో దాదాపు 500 ఎకరాల్లో నకిలీ పత్తి విత్తనాలు రైతులను నష్టపరిచాయి. గంగాకావేరీ కంపెనీకి చెందిన సిక్సర్ రకం విత్తనాలతో తీవ్రంగా నష్టపోయామంటూ తాళ్లచెరువు గ్రామ రైతులు రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ అధికారు లకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఎకరానికి రెండు క్వింటాళ్ల దిగుబడి కూడా రాలేదని, సమీప పంట పొలాల్లో 15 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, తాము మోసపోయామని, ఎకరాకు రూ.80 వేల పెట్టుబడి పెట్టామని అధికారుల కు విన్నవించారు. క్రోసూరు మండలంలోని నాలుగు గ్రామాల్లో 80 ఎకరాలకు చెందిన 32 మంది రైతులు నంద్యాలకు చెందిన 5204 రకం వరి విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోయినట్లు తెలిపారు. పంట ఏపుగా పెరిగినా కంకులు రాలేదని, ఈ విత్తనాలను ప్రభుత్వమే సరఫరా చేసిందని వాపోతున్నారు. ఎర్రబాలెం, క్రోసూరు, బయ్యవరం గ్రామాల రైతులు ఎక్కువగా నష్టపోయారు.

మహాసభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్న కార్మికులు

గుడివాడలో నేడు, రేపు భవన, నిర్మాణ కార్మికుల సమాఖ్య మహాసభ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లా గుడివాడలో గురు, శుక్రవారాల్లో జరిగే ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఏడో రాష్ట్ర మహాసభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహాసభలో భాగంగా గురువారం సాయంత్రం మూడు గంటలకు గుడివాడలోని ఒరుగంటి వెంకటేశ్వరరావు ప్రాంగణం (కొత్త మున్సిపల్ కార్యాలయం)లో బహిరంగ సభ జరగనుంది. తొలుత పాత మున్సిపల్ కార్యాలయం, రాజబాపయ్య చౌక్, నెహ్రూచౌక్, గౌరీశంకర్ సినిమాహాలు, మార్కెట్, బస్టాండ్ సెంటర్లు, ఎన్‌టిఆర్ స్టేడియం మీదుగా బహిరంగ సభ వేదిక వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.ఉమమహేశ్వరరావు అధ్యక్షతన జరిగే బహిరంగ సభలో కేరళ బిఒసి సంక్షేమ బోర్డు ఛైర్మన్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి వి.శశికుమార్, సిఐటియు జాతీయ కార్యదర్శి ఎం.సాయిబాబు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్, ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.గోపాలరావు తదితరులు పాల్గొనున్నారు. శుక్రవారం రైల్వేస్టేషన్ రోడ్డులోని జివిఆర్ కల్యాణ మండపంలో ప్రతినిధుల సభ జరగనుంది.

ఆర్థిక ఇబ్బందుల వల్లే శాప్ స్టేడియాల ప్రయివేటీకరణ

- ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్థిక పరమైన ఇబ్బందుల కారణంగా స్టేడియాలను ప్రయివేటీకరిస్తున్నట్లు రాష్ట్ర క్రీడా ప్రాధికారిత సంస్థ (శాప్) ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి చెప్పారు. శాప్ ఎండితో కలిసి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శాప్‌కు ప్రభుత్వం కొంత వరకే నిధులు ఇస్తుందని, మిగిలిన వాటిని తామే సమకూర్చుకోవాల్సివుందని తెలిపారు. స్విమ్మింగ్, స్కేటింగ్ వంటి కమర్షియల్ క్రీడలకు 'పే అండ్ ప్లే స్కీం' అమలేస్తున్నామని, ఇందులో 10 శాతం పేద క్రీడాకారులకు చోటు కల్పించాలనే నిబంధన విధించామన్నారు. టిడిపి హయాంలో నిర్మించిన క్రీడా వికాస కేంద్రాలు (కెవికె) నిరూపయోగంగా ఉన్నాయని, వాటి మరమ్మతుల కోసం కూడా క్రీడా కారుల నుంచే డబ్బులు వసూలు చేయాల్సివస్తోందని ఆయన పేర్కొన్నారు. వైసిపి హయంలో 6 వేల జగనన్న స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు చేశామన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా శాప్‌పై ఆరోపణలు చేయొద్దని టిడిపి నేత నారా లోకేష్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు.

క్రీడాకారులకు శాపంగా శాప్ : లోకేష్

జగన్ పాలనలో శాప్ క్రీడాకారుల పట్ల శాపంగా మారిందని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. పేద క్రీడాకారులు ప్రాక్టీస్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న స్టేడియాలను ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టులు, స్కేటింగ్ రింగ్‌లను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదాత్తం చేసి పేద క్రీడాకారులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని విమర్శించారు.

అమరావతిలో ఇతరులకు ఇళ్లు ఇవ్వొద్దు

హైకోర్టులో వాదనలు

ప్రజాశక్తి, అమరావతి

రాజధాని ఏరియాలో ఇతరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వరాదని, ఈమేరకు మధ్యంతర ఉత్వర్వులు జారీ చేయాలని రాజధాని రైతులు హైకోర్టును కోరారు. ఇతరులకు రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ాజధాని రైతు పరిరక్షణ సమితి, అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య, ఇతరులు దాఖలు చేసిన రిట్లను బుధవారం జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు, జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావులతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. రైతుల తరపు సీనియర్ లాయర్ బి.ఆదినారాయణరావు వాదిస్తూ, ఇతరులకు ఇళ్ల స్థలాలు ఇస్తే ఆ ప్రాంతం మురికివాడగా మారుతుందన్నారు. ఆ ప్రాంతం వాళ్లకే ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ల్యాండ్‌పూలింగ్ కింద రైతులిచ్చిన భూముల్లో ఇతరులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అధికారం రాష్ట్రానికి లేదన్నారు. అక్కడ మౌలిక వసతుల కల్పన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. రాజధాని కోసం కాకుండా ఇతరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం ద్వారా అక్కడ రాజధాని నిర్మాణం జరగకుండా చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఇది మాస్టర్ ప్లాన్‌కు వ్యతిరేకమన్నారు. ఈ విధంగా చేసే అధికారం సీఆర్‌డీఏకు, ప్రభుత్వానికి లేదని చట్టాలు చెబుతున్నాయన్నారు. ప్రభుత్వ వాదనల నిమిత్తం విచారణ గురువారానికి వాయిదా పడింది.

రాష్ట్రంలో 3.98 కోట్ల మంది ఓటర్లు

(మొదటి పేజీ తరువాయి)

60శాతం మేర పూర్తయ్యిందని సిఇఓ తెలిపారు. ఓటరు నమోదు కోసం వాలంటీర్ల సేవలను ఉపయోగించుకోవద్దని ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. పట్టభద్రులఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఓటర్ల నమోదు ప్రక్రియపై ఫిర్యాదులు వచ్చాయని, వీటిపై ఈనెల 19వ తేదీ వరకు విచారణ చేపడుతున్నట్లు సిఇఓ తెలిపారు. తప్పుడు ధృవీకరణ ఇచ్చే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి గుర్తింపు లేకపోయినా విచారణ అనంతరం వారికి ఓటరు కార్డు జారీ చేస్తామని ముకేష్‌కుమార్ మీనా తెలిపారు. అత్యధికంగా ఓటర్లు ఉన్న జిల్లాలుగా అనంతపురం 19,13,813 ఓటర్లు, కర్నూలులో 19,13,65 ఓటర్లు ఉండగా, అత్యల్పంగా ఓటర్లు ఉన్న జిల్లాగాఅల్లూరి సీతారామరాజు,7,15,990మంది ఓటర్లు, పార్వతీపురంమన్యం జిల్లాలో 7,70,175మంది ఓటర్లు ఉన్నారు.

జిల్లాల వారీగా ఓటర్ల వివరాలు

జిల్లా పేరు	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	థర్డ్‌జెండర్స్	మొత్తం ఓటర్లు
శ్రీకాకుళం	920674	911075	203	18,31,952
విజయనగరం	757385	766523	102	15,24,010
పార్వతీపురం మన్యం	378105	392010	60	7.70,175
అల్లూరిసీతారామరాజు	347075	368885	30	7,15.990
విశాఖ పట్టణం	945706	938604	128	18,84,438
అనకాపల్లి	624865	647972	58	12,72,895
కాకినాడ	788115	801775	235	15,90,125
కోనసీమ	741743	743820	22	14,85,585
తూర్పుగోదావరి	757032	784885	119	15,42,036
పశ్చిమ గోదావరి	716091	739991	99	14,56,181
ఏలూరు	780159	806462	112	15,86,733
కృష్ణ	729501	763479	90	14,93,070
ఎన్‌టిఆర్	811932	835883	148	16,47,963
గుంటూరు	837548	884623	235	17,22,406
బాపట్ల	621936	644100	74	12,66,110
పల్నాడు	833510	859741	214	16,93,465
ప్రకాశం	890934	887816	113	17,78,863
నెల్లూరు	933104	965779	247	18,99,130
కర్నూలు	953163	960199	292	19,13,654
నంద్యాల	660511	674864	278	13,35,549
అనంతపురం	956779	956824	210	19,13,813
శ్రీ సత్యసాయి	671895	665591	63	13,37,549
వైఎస్‌ఆర్	780715	802373	254	15,83,342
అన్నమయ్య	667704	680520	142	13,48,366
చిత్తూరు	760927	768912	113	15,29,952
తిరుపతి	848505	881915	217	17,30,637
	19715614	**20134621**	**3858**	**3,98,54,093**

భారత్‌కు నీరవ్ మోడీ..!

• బ్రిటన్ హైకోర్టు తీర్పు

లండన్ : పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు రూ.13 వేల కోట్లు పైగా కన్నమేసి బ్రిటన్‌కు పారిపోయిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీని ఎట్టకేలకు భారత్‌కు తీసుకురావడానికి మార్గం సుగమం అయ్యింది. చీటింగ్, మనీలాండరింగ్‌కు పాల్పడిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీకి లండన్ హైకోర్టు భారీ షాక్ ఇచ్చింది. నీరవ్‌ను భారతకు అప్పగించాలంటూ గత ఫిబ్రవరిలో వెస్ట్‌మినిస్టర్ మెజిస్ట్రేట్ కోర్ట్ జిల్లా న్యాయమూర్తి సామ్ గూజెస్ తీర్పునిచ్చారు. ఈ తీర్పుని సవాలు చేస్తూ లండన్ హైకోర్టులో నీరవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ అప్పీలును బుధవారం తిరస్కరిస్తూ.. భారత ఎక్స్‌ట్రడిషన్ అనుకూలంగా న్యాయమూర్తులు లార్డ్ జస్టిస్ జెరెమీ స్టువర్ట్ స్మిత్, జస్టిస్ రాబర్ట్ జే తీర్పునిచ్చారు. నీరవ్ మోడీని అప్పగించడం అన్యాయం లేదా అణచివేత కాదని న్యాయమూర్తులు పేర్కొన్నారు. దీంతో నీరవ్‌ను భారత్ తీసుకొచ్చేందుకు మార్గం సులువయ్యింది.

నీరవ్ మోడీ ఒక్కరే పిఎన్‌బిని రూ.6,498కోట్లకు మోసం చేశారు. ఆయన మామ మెహుల్ చోక్సీతో కలిసి దాదాపు రూ.13,578 కోట్లు మొత్తానికి పిఎన్‌బిని ముంచారు. మోసపూరిత లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్‌ఒయు)లను ఉపయోగించి.. మోసపూరితంగా నగదు పొందారు. డమ్మీ కంపెనీల పేరుతో 2011 నుండి దాదాపు ఆరేళ్ల పైగా ఈ మోసాలు చేస్తూ వచ్చారు. 2018 ప్రారంభంలో ఎట్టకేలకు ఈ మోసం బయటపడింది. సిబిఐ కేసు ఫైల్ చేసేందుని సమాచారంతో బ్రిటన్ పారిపోయారు. ఇంత పెద్ద నేరం చేసిన నీరవ్ మోడీ దేశం దాటడానికి ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు మద్దతు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. నీరవ్ లండన్ పారిపోగా.. చోక్సీ ఆంటిగ్వాకు పరార్ అయ్యాడు. భారత బ్యాంకింగ్ చరిత్రలోనే ఇది అతిపెద్ద మోసంగా చోటు చేసుకుంది.

పత్తి రైతుకు గులాబీ గుబులు

- ఇతర తెగుళ్లూ విజృంభణ
- లక్షల ఎకరాలపై దాడి
- పంట నష్టం అపారం



ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ఈ ఏడాది సైతం పత్తి పంటపై తెగుళ్ల దాడి చేస్తున్నాయి. పత్తిని సర్వనాశనం చేసే గులాబీ పురుగు వేలాది ఎకరాల్లో వ్యాపించింది. గులాబీతో పాటు పూత రాలిపోవడం, వేరుకుళ్లు వంటివి పంటను ఆశిస్తున్నాయి. ఇప్పటికే రెండు లక్షల ఎకరాలకుపైగా పత్తి పంట తెగుళ్లబారిన పడిందని వ్యవసాయశాఖ చెబుతోంది. పురుగు వ్యాపించే తీవ్రత తక్కువగానే ఉందని, గుర్తించి రైతులను అప్రమత్తం చేసి నివారణా చర్యలను సూచిస్తున్నామని వెల్లడించింది. కాగా రైతులు మాత్రం తెగుళ్లపై ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ లెక్కల కంటే రెండు మూడు రెట్ల విస్తీర్ణానికి తెగుళ్లు వ్యాపించాయని, పంట నష్టం గణనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సోకితే చేతికి రాదు

నిరుడు ఖరీఫ్‌లో భారీ వర్షాల వలన పత్తి పంట దెబ్బతింది. దిగుబడి తగ్గింది. నాణ్యత ఏర్పడక గతేడాది అతి తక్కువగా ఎకరానికి సగటున 4.7 క్వింటాళ్ల ఉత్పత్తి లభించింది. ఉత్పత్తి తగ్గడంతో మార్కెట్‌లో కొంత రేటు వచ్చింది. దాంతో ఈ మారు ఖరీఫ్ రైతులు పత్తి వైపు మళ్లారు. టార్గెట్‌ను, సాధారణ సాగు విస్తీర్ణాన్ని మించి 16.32 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. అయితే భారీ వర్షాలు, వర్షాభావం, డ్రై-స్పెల్స్ కారణంగా ఉత్పాదకత తగ్గుతుందని, ఎకరానికి ఆరు క్వింటాళ్లు లభిస్తాయని అంచనా వేశారు. బిటి ఉండగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల వలన పత్తిపై వివిధ రకాల తెగుళ్లు విరుచుకుపడ్డాయి. గులాబీ తెగులు అత్యంత ప్రమాదకరమైంది. ఆదిలోనే గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టి నివారించకపోతే అంతే సంగతులు. పంట చేతికి రాదు. ఈ తెగులు అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. పత్తి అధికంగా సాగైన కర్నూలు, అనంతపురం, గుంటూరు, ప్రకాశం, కడప జిల్లాల్లో గులాబీ తెగులు ప్రభావం అధికంగా ఉందని చెబుతున్నారు. ఈ జిల్లాల్లో అన్ని తెగుళ్లూ కలిపి 2.13 లక్షల ఎకరాల్లో వ్యాపించాయని తెలపగా, అత్యధికంగా గులాబీ తెగులేనని తెలుస్తోంది. పత్తి ఎక్కువగా సాగైన ఎన్‌టిఆర్, పల్నాడు, నంద్యాల జిల్లాల్లో సైతం గులాబీతో పాటు ఇతర తెగుళ్ల ప్రభావం ఉంది.

ఏది కారణం...

2014-15, 2015-16 ఖరీఫ్‌లో గులాబీ తెగులు వలన పత్తికి జరిగిన నష్టం అంతాఇంతా కాదు. బిటి-2 విత్తనాలు కేవలం శనగపచ్చ పురుగును మాత్రమే ఎదుర్కొంటాయి తప్ప గులాబీ వంటి ఇతర తెగుళ్లను కాదు. ఆ అనుభవంతో రైతులు ఒకటి రెండేళ్లపాటు పత్తి జోలికి అంతగా పోలేదు. మళ్లీ రెండేళ్ల నుంచి పత్తి వైపు మళ్లుతున్నారు. ఇదిలా ఉండగా, అనుమతుల్లేని బిటి-3 తో పాటు నకిలీ, కల్తీ, నాసిరకం విత్తనాల వలన పత్తికి తెగుళ్లు వ్యాపిస్తున్నాయని ఆరోపణలొస్తున్నాయి. అయితే ఈ సంవత్సరం భారీ వర్షాలు, వర్షాభావం, డ్రై-స్పెల్స్ కొనసాగుతున్నందున... ఒకసారి రావడం మూలంగా పత్తిపై తెగుళ్లు విరుచుకుపడి పంటను దెబ్బతీస్తున్నాయని, పంట నష్టం, దిగుబడి నష్టం, నాణ్యతాలోపం చోటు చేసుకుంటుందని, రైతులకు నష్టాలు వస్తాయని అంచనా వేస్తున్నారు.

ధరల స్థిరీకరణ నిధి ఏమైంది

టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి జగన్ చెప్పిన ధరల స్థిరీకరణ నిధి ఏమైందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. 'అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి' అన్నట్లు రాష్ట్రంలో టమోటా పంట పరిస్థితి ఉందని బుధవారం ట్వీట్ చేశారు. కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్‌లో కిలో టమోటా ధర రూ.3కు పడిపోయి రైతు కంట కన్నీరు తెప్పిస్తోందని తెలిపారు. వినియోగదారులు మాత్రం కిలో రూ.30కు పైగా పెట్టి కొనాల్సి వస్తోందని పేర్కొన్నారు. రైతులను ఆదుకునేందుకు ధరల స్థిరీకరణ నిధి తెస్తామని గతంలో జగన్ చెప్పారని గుర్తుచేశారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు నెం. SANDT_WAT_ZONAL_22_S_VSKP

పని పేరు: వాల్తేరు డివిజన్ నందు సీనియర్ సెక్షన్ ఇంజనీరు/సిగ్నల్/విశాఖపట్నం వారి పరిధిలో సిగ్నల్ జోనల్ పని.

ప్రకటిత విలువ: ₹36,51,484/-, బయానా: ₹73,000/-, పూర్తి చేయు కాలం: 12 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 11.11.2022

టెండరు ముగింపు తేదీ మరియు సమయము: 25.11.2022న 1500 గంటలకు

ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏవైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.

పూర్తి వివరములు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు

PR-675/N/22-23

తిరుపతిలో ఐదుగురు విద్యార్థులు అదృశ్యం

• ప్రత్యేక టీం ద్వారా గాలింపు చర్యలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తిరుపతి నెహ్రూ నగర్‌లోని అన్నమయ్య స్కూల్‌లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఐదుగురు బుధవారం ఉదయం అదృశ్యమైన సంఘటన నగరంలో సంచలనం కలిగించింది. ప్రత్యేక టీం ద్వారా పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు. వెస్ట్ సిఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... మెహత, మౌనశ్రీ, గుణశ్రీ, అబ్దుల్ రెహమాన్ పదో తరగతి, అతిఫ్ తొమ్మిదో తరగతి చదువుతున్నారు. బుధవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ట్యూషన్‌కు వెళ్లిన వీరు ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. దీంతో ట్యూషన్ దగ్గరకు వెళ్లి అడగ్గా విద్యార్థులను ఇంటికి పంపించేశామని చెప్పారు. చుట్టుపక్కల పిల్లల ఇళ్లలోనూ విచారించిన పిల్లల ఆచూకీ తెలియకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వెస్ట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్కూల్లో సిసి పుటేజీలను పరిశీలించగా పిల్లలు ట్యూషన్ నుంచి ఇంటికి వెళుతున్నట్లుగా రికార్డయ్యింది. ఆ తరువాత విద్యార్థులు ఎక్కడికెళ్లారో అనేది తెలియలేదు. ఫిర్యాదు ఆధారంగా ప్రత్యేక టీం ద్వారా దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

రేపు శ్రీవారి రూ.300 టికెట్ల కోటా విడుదల

ప్రజాశక్తి - తిరుమల

డిసెంబర్ నెలకు సంబంధించిన శ్రీవారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను శుక్రవారం ఉదయం పది గంటలకు విడుదల చేయనున్నట్లు టిటిడి ఓ ప్రకటనలో పేర్కొంది. విఐపి బ్రేక్ దర్శన వేళల్లో మార్పు కారణంగా డిసెంబరు కోటా టికెట్ల విడుదల ఆలస్యమైందని పేర్కొంది. యాత్రికులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని టిటిడి వెబ్‌సైట్‌లో దర్శన టికెట్లను బుక్ చేసుకోవాలని కోరింది.

11 వేల ఉద్యోగులపై మేటా వేటు

- రోడ్డున పడ్డ 13% సిబ్బంది
- కొత్త నియామకాలకు చెల్లు
- ఫేస్‌బుక్ మాతృసంస్థ నిర్ణయం

వాషింగ్టన్ : టెక్ కంపెనీల్లో ఉద్యోగాలు గాల్లో దీపంలా మారాయి. ఇటీవల ట్విట్టర్ సగం మంది ఉద్యోగులను తొలగించగా... తాజాగా మెటా, సేల్స్‌ఫోర్స్‌ల్లోని వేల మంది సిబ్బందికి ఆ కంపెనీలు ఉద్వాసన పలుకుతున్నాయి. 11వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు మెటా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) జుకర్‌బర్గ్ బుధవారం ప్రకటించారు. ఇది తమ సంస్థలోని మొత్తం ఉద్యోగుల్లో 13 శాతానికి సమానమని ఆయన తెలిపారు. దీంతో ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటాలో వేల సంఖ్యలో ఉద్యోగుల తొలగింపులు ఉండొచ్చన్న రిపోర్టులు నిజమయ్యాయి. 2004లో ఫేస్‌బుక్ ప్రారంభమైన తర్వాత వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించడం ఇదే తొలిసారి. ప్రకటనల ఆదాయం తగ్గుముఖం పట్టడం, అమెరికా సహా ప్రపంచ దేశాల్లో నెలకొన్న మాంద్యం భయాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం మెటాలో దాదాపు 87 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ గ్రూపు పరిధిలో ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి దిగ్గజ సోషల్ మీడియా వేదికలు ఉన్నాయి.

"ఉద్యోగుల తొలగింపు అంశాన్ని మెటా చరిత్రలో కఠినమైన రోజుగా భావిస్తున్నాం. కంపెనీ ఖర్చులను తగ్గించుకోవడంపై దృష్టి పెడుతున్నాము. వచ్చే ఏడాది తొలి త్రైమాసికం వరకు నియామక ప్రక్రియను నిలిపి వేస్తున్నాము. ప్రకటనల రాబడి తగ్గడం వల్ల ఆదాయంపై ప్రభావం పడింది. దీంతో కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. ఈ ప్రక్రియకంతటికీ నాదే బాధ్యత. తొలగింపునకు గురైన ఉద్యోగులకు క్షమాపణ చెబుతున్నాను." అని జుకర్‌బర్గ్ పేర్కొన్నారు.

ట్విట్టర్ ఇటీవల తన 7500 మంది ఉద్యోగుల్లో సగం మందికి పైగా ఉద్వాసన పలికింది. కాగా.. వరుసగా పడిపోతున్న మెటా షేర్‌తో ఇన్వెస్టర్లు ఏడాది కాలంలో 10 బిలియన్ డాలర్లు నష్టపోయారు. మెటా చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికం రెవెన్యూలో భారీ తగ్గుదల చోటు చేసుకుంది. ఏడాదికేడాదితో పోల్చితే 4.47 శాతం తగ్గి 27.714 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది.

సేల్స్‌ఫోర్స్ 2500 మందికి ఎసరు

సాఫ్ట్‌వేర్ కంపెనీ సేల్స్‌ఫోర్స్ 2500 మంది లేదా అంతకంటే ఎక్కువ ఉద్యోగుల తొలగింపునకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే వందలాది మందికి 30 రోజుల సమయం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ కంపెనీలో ప్రపంచ వ్యాప్తంగా 73,541 మంది పని చేస్తున్నారు. 2023 జనవరి నుంచి కొత్త నియామకాలు నిలిపివేయనున్నట్లు ఆ సంస్థ ఇటీవలే ప్రకటించింది.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్ (బాపట్ల)

అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన బాపట్ల జిల్లా ఇంకొల్లు మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ఇంకొల్లు గ్రామానికి చెందిన ఆవుల లక్ష్మీనారాయణ(63) తన మూడెకరాల సొంత పొలంతో పాటు మరో ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి పంట సాగు చేశారు. గత మూడు సంవత్సరాల నుంచి పంట చేతికందక పోవడంతో అప్పుల పాలయ్యారు. వడ్డీలు కలుపుకొని సుమారు రూ.20 లక్షలు అప్పులు మిగిలాయి. రుణదాతల నుంచి ఒత్తిడి పెరగడం, అప్పులు తీరే దారిలేకపోవడంతో గత నెలలో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబసభ్యులు గమనించి ఆస్పత్రికి తరలించడంతో ప్రాణపాయం తప్పింది. అప్పటి నుంచి తీవ్ర మనస్తాపానికి గురయ్యేవారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ఆంధ్రా Andhra కార్పొరేషన్ Corporation

రింగు రోడ్డు శాఖ, విజయవాడ-520008. ఫోన్: 0866-2473187, 2477326.

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

1 ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : 1) శ్రీ షేక్ గౌస్ బాషా, తండ్రి: శ్రీ షేక్ దస్తగిరి బాషా, 2) శ్రీమతి షేక్ సనా సుల్తానా, భర్త: షేక్ దస్తగిరి బాషా, 10, 2వ క్రాస్, పటేల్ లేఅవుట్, చీమసంద్ర గ్రామం, బెంగళూరు, కర్ణాటక-560049 & డి.నెం.32-46, బొమ్మల కాలని, ఖిల్లా రోడ్డు, కొండపల్లి, యన్.టి.ఆర్ జిల్లా-521228. & ఫ్లాట్ నెం.201, 1వ అంతస్తు, శేషాద్రి నిలయం అపార్ట్‌మెంట్స్, శాలిపేట, పద్మావతి గార్డెన్స్ దగ్గర, పోరంకి, విజయవాడ-521137.

ఋణ స్వభావం - హౌసింగ్ లోన్-116630100025194, ఋణ మంజూరు: రూ. 30 లక్షలు, తేదీ. 19-09-2022 నాటికి బకాయి మొత్తము రూ. 26,69,823/-. డిమాండ్ నోటీసు తేదీ. 12-10-2022

స్థిరాస్తి వివరము: షెడ్యూల్డ్-ఏ: కృష్ణాజిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్, పోరంకి గ్రామం మరియు పంచాయతి, ఆర్.యస్.నెం.312/5, ప్లాట్ నెం.4,5,6లో మొత్తం 713.25 చ॥గ॥ల ఇంటి స్థలంలో 47.55 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిశ్చితపు వాటా ఈ దిగువ హద్దులలో **తూర్పు:** కీలారు కుటుంబరావు గారి ఆస్థి-111.11 అ॥లు, **దక్షిణం:** వెలివెల రామ తులసమ్మ మరియు ఇతరులు అమ్మిన ఆస్థి-57.9 అ॥లు, **పడమర:** 33 అడుగుల వెడల్పు రోడ్డు-111.11 అ॥లు, **ఉత్తరం:** కోగంటి రాజేంద్రప్రసాద్ గారి ఫ్లాట్ నెం.3 ఆస్థి-57.9 అ॥లు. షెడ్యూల్డ్-బి: పైన తెలుపబడిన షెడ్యూల్-ఏ ఆస్తిలో నిర్మించిన "శేషాద్రి నిలయం అపార్ట్‌మెంట్స్"లో మొదటి అంతస్తులో 889 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 160 చ॥అ॥ల కామన్ ఏరియా, 60 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా మరియు సామన్య సౌకర్యాలు నీరు, డ్రేనేజి, దారి మరియు మెట్లు, ఇతర సౌకర్యాలతో గల ఫ్లాట్ నెం. 201 ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** కామన్ కారిడార్, మెట్లు & ఓపెన్ టూ స్కై, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై.

అమ్మ / అయ్యా.

విషయం: మీరు రింగు రోడ్డు శాఖ నుండి అనుభవించిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్ధక ఆస్తిగా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా రింగురోడ్డు శాఖ వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనారు. మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. కావున మీ ఖాతాను ఎన్.పి.ఏ (నిరర్ధక ఆస్థి) అయ్యింది.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌క్షట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన ఋణం రాబట్టుటకు + చార్జ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలు + ముగింపు తేది వరకు జేబు ఖర్చులతో సహా ఈ నోటిసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. మీరు పైన ఉదహరించిన బకాయిని 60 రోజులలో లోపల తిరిగి చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు చట్టంలోని అన్ని హక్కులను ఉపయోగించి మరియు అమ్మకము జరిగిన తరువాత పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైన బ్యాంకు వారు కోర్టు ఆఫ్ లా/డెబ్ట్ రికవరి ట్రిబ్యూనల్ ద్వారా మిగిలిన బకాయిని చట్టరిత్యా వసూలు చేయబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 12-10-2022
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్వాధీనత ప్రకటన

ఈడల్వీస్ అస్సెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

సిఐఎన్: U67100MH2007PLC174759

రిటైల్ సెంట్రల్ & నమోదిత కార్యాలయం: ఇడెల్‌వీస్ హౌస్, కార్యాలయం సిఎస్‌టి రోడ్, కలిన, ముంబాయి 400098

ఏదైతే ఇక్కడ పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్), 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3)తో చదువగల సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీత(లు), సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న బాకీపడిన మొత్తం తిరిగి చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేసియున్నారు.

ఆతరువాత, సెక్షన్ 5 ఆఫ్ SARFAESI చట్టం, 2002 క్రింద క్రమంగా ట్రస్ట్ వివరాలలో దిగువ పేర్కొన్న ట్రస్టీగా దీని సామర్థ్యంలో సొంతంగా/వ్యవహరిస్తున్నదానిగా ఈడల్వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు సెక్యూర్డ్ క్రెడిటార్స్ ఫైనాన్షియల్ అస్సెట్స్‌ను కేటాయించారు. సెక్యూర్డ్ క్రెడిటార్స్ యొక్క షూస్‌లోకి ఇఎఆర్‌సి అడుగుపెట్టింది మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు వడ్డీలు ఆర్థిక ఆస్తులతో పాటు అంతర్లీన భద్రతా వడ్డీలు, హామీలు, తాకట్టుపెట్టినవి రుణగ్రహీత పొందే ఆర్థిక సహాయానికి సంబంధించి ఇఎఆర్‌సిలో ఇవ్వబడ్డాయి మరియు ఇఎఆర్‌సి అన్ని హక్కులను సురక్షిత రుణదాతగా ఉపయోగించుకుంటుంది.

రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకం మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, దిగువసంతకందారుడు, ఈడల్వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా ప్రతి ఆస్థి ఎదురుగా పేర్కొన్న సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతని అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థిని స్వాధీనపరుచుకొన్నారు. రుణగ్రహీతలు జాగ్రత్త ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు, మీకు లభించిన సమయం మేరకు, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలు అహ్వానించడమైనది.

ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరించడమేమనగా, ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలిచిన వారు క్రింద పేర్కొన్న మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీ ఈడల్వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు మొత్తం చెల్లించి జరుపవచ్చును.

క్ర సం.	అసైనర్ యొక్కపేరు	ట్రస్ట్ యొక్క పేరు	లోన్ అకౌంట్ నం.	రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతల యొక్కపేర్లు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తేది	స్వాధీనతా స్థితి
1	పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 425	HM/0219/H/ 17/100282	1) శ్రీ. ఎస్.విజయ రాఘవేంద్ర రావు ("రుణగ్రహీత") (మరణించినప్పటి నుండి అతని చట్టపరమైన వారసుల ద్వారా ప్రాతినిధ్యం వహించింది) 2. శ్రీమతి. సంగపల్లి గీత వెంకట రాధిక ("సహా-రుణగ్రహీత")	04.07.2022 Rs.25,72,710.88	02.11.2022	భౌతిక స్వాధీనత
	ఆస్తి యొక్క వివరణ: గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా (గుంటూరు సిటీ, చౌత్రా సెంటర్, గుడివాడవారి వీధి), గుంటూరు మున్సిపల్ పాత వార్డు నం.13, బ్లాక్ నం.4, టౌన్ సర్వే నం.436 మరియు అదే అవిభక్త అందులో సింగిల్ ఫ్లాట్ ఒక్కొక్కఫ్లాట్ బేరింగ్ కవరింగ్ పరిధిలో 57 1/2 చ.గజాలు. డో.నం.20-5-3లో, పన్ను నం. 28479, పన్ను నం.1021086672 కట్టుదిట్టమైన: తూర్పు: కురిచేడు సుబ్బారాయుడు యొక్క ఆస్తి-15.00 అడుగులు., దక్షిణం: పేరేపల్లి శేషావతారం మరియు ఇతరుల యొక్క ఆస్తి-12 అడుగులు., పడమర: తాడిబోయిన ధనరాజుకు చెందిన ఆస్తి-3.9 అడుగులు., ఉత్తరం: గుడువాడ కోటి రత్నంకు చెందిన ఆస్తి-39.03 అడుగులు., మరలా దక్షిణం: తాడిబోయిన ధనరాజుకు చెందిన ఆస్తికి సంబంధించిన ఉమ్మడి గోడ, మరలా పడమర: మున్సిపల్ గల్లీ-5.03 అడుగులు., మరలా దక్షిణం: మున్సిపల్ గల్లీ-8.02 అడుగులు., మరలా పడమర: మున్సిపల్ గల్లీ-8.02 అడుగులు. ఈ సరిహద్దులు కవర్ చేయబడిన పరిధిలో 57 1/2 చ.గజాలు. లేదా 48.08 చ.మీటర్లు. ప్రస్తుతం ఉన్న అన్నీ నిర్మాణాలతో ఆర్‌సిసి దాబా ఇల్లు.						
2	ఎల్ అండ్ టి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 396	VJWHL170 00102 and VJWHL170 00114	1) శ్రీ. శ్రీనివాస్ ధూళిపాళ ("రుణగ్రహీత") 2. మెసెర్స్ సాయి ఎగ్ ట్రేడర్స్ ("సహా-రుణగ్రహీత") 3. శ్రీమతి. లక్ష్మి ధూళిపాళ ("సహా-రుణగ్రహీత")	24.07.2021 and Rs. 42,90,370.01	02.11.2022	భౌతిక స్వాధీనత
	ఆస్తి యొక్క వివరణ: గుంటూరు జిల్లా, పెద్దకాకాని రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, కొప్పురావూరు గ్రామ పంచాయతీ ఏరియా పరిధిలో కొప్పురావూరు గ్రామం లో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క లేదా పార్శిల్ డో.నం.26, ఎసి. 3-18 సెంట్లు, డో.నం.27, ఎసి. 2-55 సెంట్లు, డో.నం.28/1, ఎసి. 0-66 1/2 సెంట్లు, డో.నం.30/1, ఎసి. 4-90 సెంట్లు, స్థలం యొక్క సింగిల్ ముక్క నాలుగు నంబర్లుగా మొత్తం పరిధిలో ఎసి.11-29.1/2 సెంట్లు మరియు డో.నం.26, ఎసి.1-06 సెంట్లు లో మొత్తం ఎసి. 12-35.1/2 సెంట్లు వి.జి. టి.ఎమ్. ఉడా ఫైల్ నం.ఇ2/120/2014 ప్రకారం, ఎల్.పి.నం.19/2014/జిఎన్‌టి ఫ్లాట్ ఫ్లాట్ నం.65 పరిధిలో 220 చ.గజాలు, ఫ్లాట్ నం.66 పరిధిలో 220 చ.గజాలు, ఫ్లాట్ నం.67 పరిధిలో 220 చ.గజాలు., ఫ్లాట్ నం.68 పరిధిలో 220 చ.గజాలు, ఫ్లాట్ నం.69 పరిధిలో 220 చ.గజాలు., ఫ్లాట్ నం.70 పరిధజలో 210.83 చ.గజాలు., ఫ్లాట్ నం.71 పరిధిలో 253.33 చ.గజాలు., ఫ్లాట్ నం.72 పరిధిలో 240 చ.గజాలు., ఫ్లాట్ నం.73 పరిధిలో 240 చ.గజాలు., ఫ్లాట్ నం.74 పరిధిలో 240 చ.గజాలు., ఫ్లాట్ నం.75 పరిధిలో 240 చ.గజాలు., మరియు ఫ్లాట్ నం.76 పరిధిలో 240 చ.గజాలు., మొత్తం పరిధిలో 2764.16 చ.గజాలు. యొక్క సైట్‌లో "కాపిటల్ స్క్వేర్" నిర్మాణం, బి-బ్లాక్" లో ఉన్న కట్టుదిట్టమైన: తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు 218-0", దక్షిణం: సైమల కిషోర్ రెడ్డికి సంబంధించిన సైట్-115-0", పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు-214-6", ఉత్తరం: ఫ్లాట్ నంబర్లు. 64,67కి సంబంధించిన సైట్-115-0". ఈ సరిహద్దుల పరిధిలో 2764.16 చ.గజాలు లేదా 2311.11 చ.మీటర్లు. సైట్ మరియు దాని సౌలభ్యాలు మరియు ఉపకరణములు మొదలైనవి. అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కొలిచే 46 చ.గజాలు లేదా 38.46 చ.మీటర్లు. మొత్తం పరిధిలో 2764.16 చ.గజాలు. లేదా 2311.11 చ.మీటర్లు. సెమీ ఫినిష్డ్ సైట్‌తో పాటు క్యాపిటల్ స్క్వేర్ బి-బ్లాక్‌లో 2వ అంతస్తులో ఉన్న టూ బెడ్‌రూం ఫ్లాట్ బేరింగ్ నం.307తో మొత్తం ఏరియా 1250 చ.అడుగులు. (స్టిల్ట్ ఫ్లోర్ లో ప్లింత్ మరియు కామన్ ఏరియా మరియు ఒక కార్‌పార్కింగ్ ఏరియాతో సహా) సైట్ యొక్క పైన పేర్కొన్న వాటా కోసం నిర్మిస్తున్న కట్టుదిట్టమైన: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, మరియు కామన్ మెట్లకేస్. ఈ సరిహద్దులు ఒక సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నం.307, 2వ అంతస్తు ఐ.ఇ. పైన స్టిల్ట్, గ్రౌండ్ మరియు 1వ అంతస్తులు పేర్కొన్న "క్యాపిటల్ స్క్వేర్" "బి-బ్లాక్" అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ తో అన్నీ కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు, సౌలభ్యాలు, ఉపకరణాలు మొదలైనవి., స్టిల్ట్ ఏరియాలో కార్‌పార్కింగ్ ఏరియాతో సహా.						
3	ఈడిల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 447	LVIJ0HL000 0057478 & LVIJ0TU000 0057496	1) శ్రీ. దుర్గారావు మక్క ("రుణగ్రహీత") 2. శ్రీమతి. మక్క నాగమణి ("సహా-రుణగ్రహీత")	01.11.2022 & Rs. 34,02,058.02/-	3/11/2022	భౌతిక స్వాధీనత
	ఆస్తి యొక్క వివరణ: కృష్ణాజిల్లా, విజయవాడ (తూర్పు) జిల్లా రిజిస్ట్రార్, గుణదల సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, విజయవాడ టౌన్, ప్రసాదంపాడు గ్రామ పంచాయతీ వద్ద ప్రసాదంపాడు యొక్క ఆర్.ఎస్.నం.42/2లో ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ అవిభక్త మరియు పేర్కొనబడని వాటా పరిధిలో 17 చ.గజాలు. రెసిడెన్షియల్ సైట్‌లో మొత్తం పరిధి 372.21 చ.గజాలు. లేదా 311.21 చ.మీటర్లు. తో అన్నీ సౌలభ్య హక్కులు ఉన్న కట్టుదిట్టమైన: తూర్పు: అచ్యుతరామయ్య విక్రయించిన ఇతరుల ఆస్తి, దక్షిణం: షేక్ ఆజాద్ మరియు ఇతరుల యొక్క ఆస్తి, పడమర: 15 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: జంగిల సీతా భాగ్యలక్ష్మి యొక్క ఆస్తి. "వి.ఎన్.ఎస్.ప్లాజా" 4వ అంతస్తులో ఫ్లాట్ నం.ఎఫ్ఓఎఫ్-4 తో 708 చ.అడుగులు ప్లింత్ ఏరియా 70 చ.అడుగులు., కామన్ ఏరియా మరియు 80 చ.అడుగులు., 'ఎ' షెడ్యూల్ ఆస్తిలో కార్ పార్కింగ్ ఏరియా నిర్మాణం ఉన్న కట్టుదిట్టమైన: తూర్పు: ఫ్లాట్ నం.ఎఫ్ఓఎఫ్-1, దక్షిణం: లిఫ్ట్, మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.						

ప్రదేశం: గుంటూరు,
తేది: 09.11.2022

సం/- అధీకృత అధికారి
ఈడల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

Edelweiss Ideas create, values protect | ASSET RECONSTRUCTION

ADITYA BIRLA CAPITAL PROTECTING INVESTING FINANCING ADVISING

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరావల్, గుజరాత్ 362266
బ్రాంచ్ ఆఫీస్-3వ ఫ్లోర్, 40-1-52సి, కెబిసిఎల్ బిల్డింగ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురుగా, బెంజ్ సర్కిల్ వద్ద, ఎంజి రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ 520010

అనుబంధం 4(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్8(1) ప్రకారం స్థిరాస్థి స్వాధీనతా నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) చట్టం సెక్షన్ 13(12)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలతో దిగువ సంతకందారైన ఆదిత్యబిర్లా హౌసింగ్ ఫైనాన్స్ అధీకృత అధికారి దిగువ పేర్కొన్న బకాయి దారులైన రామలింగేశ్వరరావు జె, మౌనిక జనరల్ స్టోర్స్, శ్రీదేవి జె తాము పొందిన రుణబకాయి మొత్తం రు.20,19,972.04/- (ఇరవై లక్షల పంథొమ్మిది వేల తొమ్మిదివందల డెబ్బయ్ రెండు రూపాయల నాలుగు పైసలు మాత్రము)ను నోటీసు అందిన 60 రోజుల్లోగా చెల్లించాల్సిందిగా కోరుతూ ది.22.08.2022న డిమాండ్ నోటీసు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు నిర్దేశిత గడువులోగా బకాయి సొమ్ము చెల్లించటంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్టం సెక్షన్ 13(4)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8తో సంక్రమించిన అధికారాలతో వారు రుణ నిమిత్తం తనఖా పెట్టిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులను ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ అధీకృత అధికారి ది.08 నవంబర్ 2022న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు, సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియచేయటమైనది.

ఈ దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులు రు.20,19,972.04/- (ఇరవై లక్షల పంథొమ్మిది వేల తొమ్మిదివందల డెబ్బయ్ రెండు రూపాయల నాలుగు పైసలు మాత్రము) బకాయి సొమ్ముతో పాటు డిమాండ్ నోటీసు పంపిన తేదీ నుండి చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యే వరకూ జమ అయ్యే వడ్డీ, వర్తించే ఇతర ఖర్చులతో కలిపిన మొత్తం నిమిత్తము ఆదిత్యబిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ స్వాధీనంలో వున్నందున వీటిపై ఎటువంటి లావాదేవీలకు పాల్పడరాదని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా రుణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియచేయటమైనది. పైన పేర్కొన్న చట్టం సెక్షన్ 13(8) నిబంధనల ప్రకారం ఈ నోటీసు ద్వారా లభించిన గడువులోగా బకాయి మొత్తమును చెల్లించి ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా సూచించటమైనది.

స్థిరాస్థి వివరాలు

కృష్ణా జిల్లా పటమట సబ్ రిజిస్ట్రీ, పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామం, గ్రామపంచాయితీ ఏరియాలోని ఆర్ఎస్ నెం.4/6 డోర్ నెం.29-159/2, అసెస్మెంట్ నెం.7003లో గణేశ్ ఎన్‌క్లేవ్ పేరిట నిర్మితమైన అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో 3వ ఫ్లోర్‌లో 900 చఅ.డుగుల విస్తీర్ణంలో వున్న ఫ్లాట్ నెం.టిఎఫ్-1తోపాటు 70 చ.అడుగుల కార్‌పార్కింగ్‌తో కలిపి. హద్దులు: తూర్పు. ఓపెన్ టు స్కై, పశ్చిమం. మెట్లు, కామన్ కారిడార్, ఉత్తరం. ఓపెన్ టు స్కై, దక్షిణం. ఓపెన్ టు స్కై.

తేదీ: 8/11/2022
స్థలం: విజయవాడ

అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Ground & 1st Floor, Sri Narayan Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam- 530020

O.A NO. 282/2021

Between:
Development Bank of Singapore India Limited
(Formerly known as Lakshmi Vilas Bank)
notified under the G.O.No.600, dt.25-11-2020. ..Applicant Bank
And
M/s Vizag Rebars Pvt. Ltd and others .. ..Defendants

Def.no.1: M/s. Vizag Rebars Pvt Ltd, C/o T. Srinivasa Rao, D.No.48-10-12/2, Nagarjuna Nagar, Opp: Siddhartha Medical College, Vijayawada, Andhra Pradesh -520008
Also at M/s. Vizag Rebars Pvt Ltd, C/o T . Srinivasa Rao, Plot No.1, IDA J N Pharmacity Edulapaka Bonanagi, Parwada Mandal, Visakhapatnam -531021
Def.no:2: TADIKAMALLA SRINIVASULU, S/o. Hazarathiaaha (late), H.No. 31-51-4/11, Villa No. 58, Green City, Near Apparel Export Park, Vadlapudi Post, Bakkannapalem, Aganampudi, Visakha patnam - 530 046.
Def.no.3: Sri. RAPARLA MALLIKHARJUNA RAO, S/o. Krishna Murthy, # 31-51-5/16, Villa No.16, Green City, Ward No.58, New Apparel Park, Vadlapudi, Duvvada, Visakhapatnam - 530046.
Def.no.4: Rama Krishna Maridi, S/o. Ganeswara Rao, # 8-534, Ravulapadu Road, Ravula palem, East Godavari- 533238
Def.no.5: M/s VIZAG PROFILES PVT LTD, Flat No.303, My Home Laxminivas Apts. Greenlands, Ameerpet, Hyderabad -500016
Def.no:6: M/s. Amaravati Building Materials Pvt Ltd. Plot No.40/A, T.I.E., IDA, Balanagar, Hyderabad, Telangana - 500037
Def.no: 7: State Bank of India, Kanayyapeta Branch, D. No.12-1-22, Kanayyapeta Lane, Beside, Green Park Hotel, Visakhapatnam - 530 002

SUMMONS TO DEFENDANTS 1 TO 7 FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED BY WAY OF PAPER PUBLICATION

1. Whereas the applicant bank has filed the above application under section 19 of Recovery of Debts due to Banks and Financial Institutions Act 1993 against you for recovery of amount along with rate of interest as mentioned in O.A. under loan account. You are hereby summoned to appear and file written statement before the Hon'ble Tribunal on **15-11-2022, at 10.30 am** or at such time immediately thereafter according to the convenience of Tribunal and claim.
2. A copy of the application and annexure are to be collected on your appearance before Tribunal.
3. 1f you find any documents, you file the same with a list along with written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determined in your absence.
Given under my hand and the seal of this Tribunal on this the **31st Day of October 2022.**

Signature of the Officer authorized to issue the summons, DRT, Visakhapatnam

POONAWALLA HOUSING FINANCE Apna Ghar, Apni Pehchan

పూనవాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

(ఇంతకుమునుపు మాగ్మ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది)
రిజిష్టర్డ్ కార్యాలయం: 602, 6వ అంతస్తు, జీరో వన్ ఐటి పార్క్, సర్వే నం.79/1, ఘోర్పడి, ముంధ్వా రోడ్, పూణే-411036

అనుబంధం IV [రూల్ 8(1) చూచుట] స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఆ తరువాత ఇక్కడ "సదరు చట్టం"గా సూచించడమైనది) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద అధికారాలు అధ్యాయనం చేస్తూ, పైన కార్పొరేట్/రిజిష్టర్ కార్యాలయం యొక్క పూనవాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుమునుపు మాగ్మ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది) యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు దిగువ రుణగ్రహీతలను పిలుస్తూ దిగువ తేదిన డిమాండ్ నోటీసు జారీచేయబడింది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థిని కింద తెలిపిన తేదీనాడు దిగువసంతకందారుడు 8 నవంబర్, 2022న స్వాధీనపరుచుకోవడమైనదని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్నీ ఇక్కడ హెచ్చరించడమేమనగా ఆస్థితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్థితో ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీని పూనవాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుమునుపు మాగ్మ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది) యొక్క చార్జ్‌కు లోబడి జరుపవలెను.

సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానించడమైనదని రుణగ్రహీతలు శ్రద్ధ వహించవలెను. స్వాధీనత తీసుకున్న ఆస్థి వివరాలు దిగువన ఇవ్వబడినాయి:

క్ర. సం	రుణగ్రహీతల పేరు	ఆస్థి వివరణ	స్వాధీనం తీసుకున్న తేది	డిమాండ్ నోటీసు చట్టబద్ధత తేది	డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)
1.	షేక్ మస్తాన్ వలి, షేక్ మహబ్బి	గుంటూరు జిల్లా, నల్లపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా టౌన్ సర్వే, నల్లపాడు గ్రామం వద్ద ఉన్న తనఖా ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.234-ఎ కవరింగ్ పరిధిలో ఎసి. 1.98 సెంట్లు, ఒక ఫ్లాట్‌గా విభజించబడిన అదే ఫ్లాట్ కవరింగ్ పరిధిలో సింగిల్ ఫ్లాట్ కవరింగ్ పరిధిలో 80 చ.గజాలు. ఉనికిలో ఉన్న గ్రౌండ్ మరియు 1వ అంతస్తు తో ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనం సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి విక్రేతల ద్వారా వదిలివేయబడిన వెడల్పు గల్లీ బజార్, దక్షిణం: షేక్ సత్తార్ యొక్క ఆస్తి, పడమర: బండ్లమూడి రోసయ్య యొక్క ఆస్తి, ఉత్తరం: షేక్ సలీమ్ యొక్క ఆస్తి. ఈ సరిహద్దులు కవర్ చేయబడిన పరిధిలో 80 చ.గజాలు. లేదా 66.88 చ.మీటర్లు. గ్రౌండ్ మరియు 1వ అంతస్తు నిర్మాణంతో కూడిన ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనం.	08/11/2022	18-Nov-21	లోన్ నెం.: HM/0219/H/16/100008 రూ. 11,40,704/- (పదకొండు లక్షల నలభై వేల ఏడు వందల నాలుగు రూపాయలు మాత్రమే) రియలైజేషన్ నాటికి 15.80 శాతం పి.ఎ. వడ్డీతో కలుపుకొని 11.11.2021 నాడు చెల్లించవలసిన మొత్తం.
2.	ఎ. దావూద్, షేక్ పర్వీన్,	గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు సిటీ, సంగడిగుంట ఏరియా వద్ద ఉన్న తనఖా ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ మున్సిపల్ పాత వార్డు నం.14, టి.ఎస్.నం.653, కవర్‌చేయబడిన పరిధిలో 2882 చ.అడుగులు., మరియు అదే విభజించబడిన సింగిల్ ఫ్లాట్ బేరింగ్ కవరింగ్ పరిధిలో 77 చ.గజాలు. అందులో మున్సిపల్ పాత పన్ను నం.27565, ప్రస్తుత పన్ను నం.90466, డో.నం.19-7-594, ఆర్‌సిసి దాబా ఇంటి వద్ద ఉన్న కట్టుదిట్టమైన: తూర్పు: మున్సిపల్ రోడ్డు-21.0 అడుగులు., దక్షిణం: విక్రేత యొక్క ఆస్తి-33.0 అడుగులు., పడమర: విక్రేత యొక్క ఆస్తి-21.0 అడుగులు., ఉత్తరం: షేక్ ఆదాం షఫి సాహెబ్ యొక్క ఆస్తి-33.0 అడుగులు.	08/11/2022	18/04/2022	లోన్ నెం.: HM/0219/H/17/100031 రూ. 21,21,459/- (ఇరవై ఒక లక్షా ఇరవై ఒక వేల నాలుగు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) రియలైజేషన్ నాటికి 15.81 శాతం పి.ఎ. వడ్డీతో కలుపుకొని 18.04.2022 నాడు చెల్లించవలసిన మొత్తం.

ప్రదేశం: గుంటూరు,
తేది: 10.11.2022.

సం/- అధీకృత అధికారి
పూనవాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(ఇంతకుమునుపు మాగ్మ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది)

సంపాదకీయం

కోడ్ ఉల్లంఘన

త్వరలో జరగనున్న గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుకోసం కేంద్రంలో ఉన్న అధికారాన్ని అడ్డుపెట్టుకుని బిజెపి తొక్కుతున్న అడ్డదారులు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. ప్రజలను చీల్చి అధికారాన్ని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ఆ రెండు రాష్ట్రాల్లోనూ ఉమ్మడి పౌరస్మృతి అంశాన్ని ఆ పార్టీ ఎన్నికల ఎజెండాలోకి చేర్చింది. పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఈ అంశాన్ని దశలవారీగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తామంటూ కేంద్ర మంత్రులు అడ్డగోలు ప్రచారం చేస్తున్నారు. దీనిపై విమర్శలు చెలరేగుతుండగానే నవంబర్ నెలలోనూ ఎలక్టోరల్ బాండ్స్ అమ్మకాలకు అనుమతిచ్చింది. ఈ మేరకు వాటి విక్రయాలకు సంబంధించిన నిబంధనలను సవరిస్తూ గుట్టుచప్పుడు కాకుండా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఎన్నికల వేళ కార్పొరేట్ నిధుల ప్రవాహానికి గేట్లు ఎత్తివేసినట్లైంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరువాత ఓటర్లను ప్రభావితం చేసే ఎటువంటి చర్యలైనా కోడ్ ఉల్లంఘన కిందకే వస్తాయన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మరోవైపు ఎలక్టోరల్ బాండ్స్ పథకమే రాజ్యాంగ వ్యతిరేకమంటూ దాఖలైన పిటిషన్లను డిసెంబర్ ఆరవ తేదీన సుప్రీంకోర్టు విచారించనుంది.

2018లో ఎలక్టోరల్ బాండ్స్‌ను ప్రవేశపెడుతూ జారీ చేసిన నిబంధనల ప్రకారం ప్రతి ఏటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ నెలల్లో ప్రతి నెల పదిరోజులు ఎలక్టోరల్ బాండ్లను విక్రయిస్తారు. సాధారణ ఎన్నికలు జరిగే సంవత్సరంలో అదనంగా మరో 30 రోజులు బాండ్ల అమ్మకానికి అవకాశం ఉంది. ఈ నిబంధనలను జారీ చేసిన మొదటి సంవత్సరంలోనే మోడీ ప్రభుత్వం వీటిని ఉల్లంఘించింది. ఆ తరువాత ప్రతిఏడూ ఏదో రూపంలో అతిక్రమణలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. ఎలక్టోరల్ బాండ్లను కార్పొరేట్ సంస్థలు కొనుగోలు చేసి తమకు నచ్చిన రాజకీయ పార్టీకి విరాళంగా ఇవ్వొచ్చు. ఈ ప్రక్రియలో ఆ సంస్థల పేర్లు వెల్లడి కావని, పారదర్శకంగా ఎన్నికల విరాళాలు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ఆచరణలో దీనికి భిన్నంగా జరుగుతోంది. బాండ్లు విక్రయించే బ్యాంకుల నుండి ఏ సంస్థ ఎంత మొత్తంలో కొనుగోళ్లు చేసిందన్న వివరాలు కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు చేరుతున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. దీంతో, అధికారంలో ఉన్నవారికి వివిధ రకాలుగా ఆ సంస్థలపై ఒత్తిడి చేసే అవకాశం లభిస్తోంది. ఈ పథకం అమలులోకి వచ్చినప్పటి నుండి ఇతర పార్టీలకు విరాళాలు భారీగా తగ్గిపోవడం, అధికారంలో ఉన్న బిజెపికి సింహభాగం లభించడం ఈ ఆరోపణలనే ధ్రువపరుస్తున్నాయి. దీంతో పాటు, 'నీకు అది..నాకు ఇది' (క్విడ్ ప్రో కో) వంటి ఆర్థికనేరాలు పెరగడానికి ఈ విధానం కారణమవుతోంది. కరోనా సమయంలోనూ కార్పొరేట్లకు కేంద్ర ప్రభుత్వం నుండి భారీ మొత్తంలో రాయితీలు అందడం ఈ సందర్భంగా గమనార్హం.

2017-18 నుండి 2019-20 వరకు 6,701 కోట్ల రూపాయల విలువైన ఎలక్టోరల్ బాండ్స్ అమ్ముడుపోగా ఆ మొత్తంలో 4,215.89 కోట్ల రూపాయలు బిజెపికే దక్కాయి. 2020-21 సంవత్సరంలో కూడా 75 శాతం ఎలక్టోరల్ బాండ్స్ మొత్తం బిజెపికే చేరాయి. ఈ ఏడాది జులైలో 389.50 కోట్ల రూపాయల విలువైన ఎలక్టోరల్ బాండ్ల విక్రయం జరగ్గా, అక్టోబర్‌లో 10,246 కోట్ల రూపాయల బాండ్లను కార్పొరేట్ సంస్థలు కొనుగోలు చేశాయి. ఈ మొత్తంలో కూడా అధికశాతం బిజెపికే దక్కినట్లు వివిధ వర్గాల సమాచారం. ఈ కారణం చేతనే ఒకవైపు ఎన్నికల కోడ్, మరోవైపు అత్యున్నత న్యాయస్థానపు విచారణ ఉన్నా మోడీ ప్రభుత్వం ఎన్నికల వేళ కార్పొరేట్ నిధుల సేకరణ కోసం బరితెగించింది. ఏకపక్షంగా సవరణ ఉత్తర్వులు జారీ చేసింది. ఓటర్లను ప్రభావితం చేయడమే లక్ష్యంగా ఈ ఉత్తర్వులు జారీ అయి రోజులు గడుస్తున్నా ఎన్నికల కమిషన్ మౌనంగా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ విషయమై ఇ.సి స్పందించాలి. ఎలక్టోరల్ బాండ్స్ విక్రయాన్ని తక్షణం నిలిపివేయాలి. ఒకవేళ బాండ్ల విక్రయం జరిగినా వాటిని రాజకీయ పార్టీలకు చేరకుండా అడ్డుకోవాలి. ఈ పని చేయకపోతే గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌ల్లో జరిగే ఎన్నికల అక్రమాలకు ఇ.సి నే బాధ్యత వహించాల్సి ఉంటుంది. రాజకీయ అవినీతికి చట్టబద్ధత కల్పించిన ఎలక్టోరల్ బాండ్స్‌ను పూర్తిస్థాయిలో రద్దు చేయడమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం. ఆ దిశలో ప్రజాస్వామ్య వాదులు కృషి చేయాల్సి ఉంది.

మహనీయుల మాట

నాణేలు శబ్దం చేస్తాయి.
కానీ నోట్లు నిశ్శబ్దంగా వుంటాయి.
అలాగే మన విలువ పెరిగే కొద్దీ
హుందాగా వుండాలి.

- షేక్‌స్పియర్,
ప్రపంచ ప్రసిద్ధ రచయిత.



'విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మం' అని మోడీ ప్రకటించాలి

సందర్భం



సిహెచ్.నరసింగరావు

ఈ నెల 11, 12 తేదీల్లో ప్రధాని మోడీ విశాఖ పర్యటిస్తున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకం నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత మొట్టమొదటి సారి మోడీ విశాఖ వస్తున్నారు. రాష్ట్ర ప్రజలందరూ ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని ఆపాలి. నవంబర్ 12న మోడీ ప్రసంగించే బహిరంగ సభలో 'విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మం' అని ప్రకటించాలి.

విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ప్రయత్నాలు కొత్తవేమీ కాదు. 1991లో సరళీకరణ విధానాల ప్రారంభం నుంచి సాగుతున్న కుట్రకు కొనసాగింపే నేటి విశాఖ స్టీల్ పూర్తి అమ్మకపు ప్రక్రియ. 1990వ దశకంలో స్టీల్ ప్లాంట్‌కు గుండెకాయ లాంటి స్టీల్ మెల్టింగ్ షాప్‌ను ప్రైవేట్‌కు ఇవ్వాలని, తర్వాత కోక్‌ఓవెన్ బ్యాటరీలు ప్రైవేట్‌కు అప్పగించాలనే ప్రయత్నాలు సాగాయి. థర్మల్ ప్లాంట్ విస్తరణ జాయింట్ వెంచర్‌కు కట్టబెట్టాలనే కుట్ర జరిగింది. విశాఖ స్టీల్ కార్మికవర్గం అడుగడుగునా దాన్ని తిప్పికొట్టింది. 2000 సంవత్సరంలో వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న కాలంలో విశాఖ స్టీల్‌ను సిక్ పరిశ్రమగా ప్రకటించి వేలం వెయ్యాలని నిర్ణయించింది. నాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా విశాఖ స్టీల్‌ను సిక్ పరిశ్రమగా అమ్మాలనే విధానాన్ని గట్టిగా సమర్థించారు. కాని యావత్తు కార్మికులు, కార్మిక సంఘాలు అడుగడుగునా పోరాడి కేంద్ర ప్రభుత్వాల ప్రయత్నాలను తిప్పి కొట్టారు. విశాఖ స్టీల్ పోరాటంలో ఆనాడు విశాఖ స్టీల్ కార్మికులు ఒక్కరే పోరాడారు. నేడు రాష్ట్రం అంతా ఒక్కటై పోరాడుతున్నది.

మోడీ ప్రధానిగా వచ్చినప్పటి నుంచి విశాఖ స్టీల్‌ను ప్రైవేట్ చేసే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. 2017 నుంచి దక్షిణ కొరియా పోస్కో కంపెనీతో లోగుట్టు ఒప్పందాలు సాగాయి. 2018లో పోస్కో దూతలు విశాఖలో అడుగు పెట్టారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో 4 వేల ఎకరాల భూములు పోస్కోకు స్వాధీనం చేస్తే...5 మిలియన్ టన్నులు అదనంగా ఉత్పత్తి చేసే మరో స్టీల్‌ప్లాంట్‌ను రూ.25 వేల కోట్లతో నిర్మిస్తామని నమ్మబలికారు. 2019లో పోస్కో ప్రతినిధులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. కడపలో స్టీల్‌ప్లాంట్ పెట్టమన్న ముఖ్యమంత్రి కోర్కెను పోస్కో కంపెనీ ఖాతరు చేయలేదు. జగన్‌పై ఒత్తిడి తెచ్చి మోడీ జాయింట్ వెంచర్‌కు ఒప్పించారు. కాని కోవిడ్ వచ్చిన తర్వాత భూమి ఒక్కటే కాదు. మొత్తం స్టీల్‌ప్లాంట్‌ను తమకు స్వాధీనం చేయాలనే పోస్కో కంపెనీ డిమాండ్‌ను మోడీ అంగీకరించి 2021 జనవరి 27న విశాఖ స్టీల్ పూర్తి అమ్మకానికి నోటిఫికేషన్ జారీ చేశారు. కోవిడ్ కాలంలో ఎవరూ నోరెత్తరని భావించిన బిజెపి కి రివర్స్ స్పందన వచ్చింది. అన్ని విషయాల్లో దూకుడుగా మాట్లాడే బిజెపి కి విశాఖ స్టీల్ అమ్మకం గొంతులో వెలక్కాయ పడ్డ చందంగా అయ్యింది.

విశాఖ స్టీల్‌ను బలహీన పరచి కారుచౌకగా అమ్మాలనేది కేంద్ర ప్రభుత్వ కుట్ర. స్వంత గనులు ఇవ్వకపోయినా విశాఖ స్టీల్ బలహీనపడలేదు. కేంద్ర ప్రభుత్వం ఇతర ప్రభుత్వ రంగ స్టీల్ ప్లాంట్‌లకు పూర్తిగా పెట్టుబడులు సమకూర్చారు. విశాఖ స్టీల్‌కు ఆరంభంలో ఇచ్చిన రూ.5 వేల కోట్లు తప్ప తర్వాత విస్తరణకు ఏ మాత్రం పెట్టుబడులు సమకూర్చలేదు. 2000 సంవత్సరం నాటికి రూ.4 వేల కోట్లు పైగా నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ 2008 నాటికి నష్టాలు వడ్డీలతో సహా చెల్లించి మరో రూ.6,500 కోట్లు రిజర్వు నిధులు మిగిల్చింది. 32 లక్షల టన్నుల నుంచి స్వంత లాభాలతో 63 లక్షల టన్నుల సామర్థ్యానికి విస్తరించింది. విశాఖ స్టీల్ విస్తరణ కోసం అదనంగా తెచ్చిన రూ. 6 వేల కోట్లు రుణ భారం వడ్డీతో నేడు రూ.20 వేల కోట్లకు పెరిగింది. రూ.5 వేల కోట్ల పెట్టుబడులతో ప్రారంభించిన విశాఖ స్టీల్ నేడు రూ.3 లక్షల కోట్ల ఆస్తులు పెంచుకోగలిగింది.

కేంద్ర ప్రభుత్వం కావాలనే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఇప్పటికీ స్వంత గనులు సమకూర్చలేదు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్టీల్ ప్లాంట్‌లకు స్వంత గనులున్నాయి. స్టీల్ ప్లాంట్ నిర్మాణమే చెయ్యని విదేశీ పోస్కోకు ఒడిషాలో స్వంత గనులున్నాయి. కార్పొరేట్లు అంటే కేంద్ర ప్రభుత్వానికి ఎంత ప్రేమో? విశాఖ స్టీల్‌కు ఎందుకు స్వంత గనులు కేటాయించరు? స్వంత గనులు లేనందు వల్ల విశాఖ స్టీల్ సాలీనా రూ. 2 వేల కోట్లు నష్టపోతున్నది. స్వంత గనులు సమకూర్చకపోవడం కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ పట్ల వివక్షత మాత్రమే. ఉమ్మడి రాష్ట్రంలోని ఇనుపగనులు ఇవ్వాలని సిఐటియు వేసిన రిట్ పిటిషన్‌కు హైకోర్టు స్పందించింది. బయ్యారం లోని గనులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆనాటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది. నేటికీ అమలు కాలేదు. గంగవరం పోర్టును అదానీకి అమ్మడంతో 25 సంవత్సరాల టారిఫ్ ఒప్పందం ఉన్నా అదానీ రవాణా ఛార్జీలు పెంచారు.

కేంద్ర ప్రభుత్వం స్వంత గనులు కేటాయించకపోగా స్టీల్ ప్లాంట్ లాభాలను పక్కదారి పట్టించింది. 12 సంవత్సరాల క్రితం ఒడిషా లోని రాష్ట్ర ప్రభుత్వ గనులను విశాఖ స్టీల్ రూ. 370 కోట్లు పెట్టి కొన్నది. నేటికీ విశాఖ స్టీల్‌కు ఒక్క టన్ను ముడి ఖనిజం రాలేదు. పైగా ఒడిషా రాష్ట్ర యాజమాన్యం చేసిన పొరపాట్లకు విశాఖ స్టీల్‌పై సుప్రీంకోర్టు వెయ్యి కోట్లు జరిమానా విధించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఉత్తరప్రదేశ్ లోని సోనియా గాంధీ నియోజకవర్గం రాయ్‌బరేలిలో రైల్ వీల్ ప్లాంట్ కోసం అవసరం లేకున్నా రూ. 1500 కోట్లు ఖర్చు చేశారు. కానీ ఫలితం శూన్యం. విశాఖ స్టీల్ ప్లాంట్ నిధులు దుర్వినియోగం చేసినా 2020-21 సంవత్సరంలో విశాఖ స్టీల్ రూ. 942 కోట్లు లాభాలను ఆర్జించింది. ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 28 వేల కోట్ల టర్నోవర్ సాధించింది. రూ.50 వేల కోట్లకు పైగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విశాఖ స్టీల్ ప్లాంట్ పన్నులు చెల్లించింది. బంగారు బాతు లాంటి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మాలనే నిర్ణయం దుర్మార్గం.

కోవిడ్ కాలాన్ని అడ్డం పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ఉత్పత్తిని బాగా దెబ్బతీస్తున్నది. విశాఖ స్టీల్ ప్లాంట్ నూరు శాతం సామర్థ్యంతో నడపాలి. కార్మికులు సమ్మె చేస్తున్నారంటే ఒక్క రోజైనా బ్లాస్ట్ ఫర్నేస్ ఆగకూడదని సిద్ధాంతం చెప్పేవారు. కాని సంవత్సర కాలం నుంచి అత్యాధునికమైన మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను మూసివేశారు. స్టీల్ మెల్టింగ్ షాప్, కోక్ ఓవెన్స్ ఉత్పత్తి బాగా తగ్గించారు. ఆరు మిల్లులలో 4 మిల్లులు మూతపడ్డాయి. స్టీల్ మార్కెట్‌లో టన్ను 90 వేలకు పైగా రేటు ఉన్న సమయంలో స్టీల్ ఉత్పత్తిని కావాలని 50 శాతం తగ్గించడం వల్ల భారీగా నష్టపోయాం. డైరక్టర్ ఆఫ్ ఫైనాన్స్, డైరక్టర్ ఆపరేషన్స్, డైరక్టర్ పర్సనల్ లాంటి కీలక పోస్టులు సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్నాయి. కాని అవసరం లేని డైరక్టర్ ప్రాజెక్ట్స్‌ను ఇటీవలే నియమించారు. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ చైర్మన్‌కు ఏ స్టీల్‌ప్లాంట్ లోనూ పనిచేసిన అనుభవం లేదు. స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేయడానికి తనకు అనుకూలమైన వారిని కేంద్ర ప్రభుత్వం నియమించింది.

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినప్పటి నుంచి...ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా విశాఖ స్టీల్ ప్లాంట్ లోనూ, విశాఖ నగరంలోనూ ఉద్యమాలు నిరవధికంగా సాగుతున్నాయి. అన్ని రాజకీయ పార్టీలతోనూ, అఖిల భారత ట్రేడ్ యూనియన్ నాయకులతోనూ అఖిలపక్ష భారీ బహిరంగ సభలు జరిగాయి. కిసాన్ మోర్చా ఢిల్లీ నాయకులతో విశాఖ బీచ్‌లో భారీ సంఘీభావ సభ జరిగింది. 10 వేల మంది...కుటుంబాలతో సహా...10 కిలోమీటర్ల మానవహారంలో పాల్గొని జయప్రదం చేశారు. గత 21 మాసాల్లో మూడు సార్లు సమ్మెలు, రెండు సార్లు బంద్‌లు జరిగాయి. 11వ తేదీన మోడీ విశాఖలో పర్యటించనున్న సందర్భంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు విధులు బహిష్కరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసింది. కాని తదుపరి నిజాయితీగా స్టీల్ ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా పోరాడుతుందనే విశ్వాసం ప్రజల్లో, కార్మికుల్లో లేదు. 32 మంది ప్రాణత్యాగం చేసి సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకోవడం రాష్ట్ర ప్రజల కర్తవ్యం. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం వచ్చి 8 సంవత్సరాలైనా కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. ప్రత్యేక హోదా మన హక్కు. ప్రత్యేక హోదా లేకపోవడంతో కొత్త పరిశ్రమలు రాలేదు. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు మణిహారమైన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకుండా చావో రేవో తేల్చుకోవడానికి ప్రజలు సిద్ధం కావాలి.

/వ్యాసకర్త :
విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ /

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినప్పటి నుంచి...ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా విశాఖ స్టీల్ ప్లాంట్ లోనూ, విశాఖ నగరంలోనూ ఉద్యమాలు నిరవధికంగా సాగుతున్నాయి. అన్ని రాజకీయ పార్టీలతోనూ, అఖిల భారత ట్రేడ్ యూనియన్ నాయకులతోనూ అఖిలపక్ష భారీ బహిరంగ సభలు జరిగాయి. కిసాన్ మోర్చా ఢిల్లీ నాయకులతో విశాఖ బీచ్‌లో భారీ సంఘీభావ సభ జరిగింది. 10 వేల మంది ...కుటుంబాలతో సహా ...10 కిలోమీటర్ల మానవహారంలో పాల్గొని జయప్రదం చేశారు. గత 21 మాసాల్లో మూడు సార్లు సమ్మెలు, రెండు సార్లు బంద్‌లు జరిగాయి. 11వ తేదీన మోడీ విశాఖలో పర్యటించనున్న సందర్భంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు విధులు బహిష్కరిస్తున్నారు. 32 మంది ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకోవడం రాష్ట్ర ప్రజల కర్తవ్యం.



బెంగాల్‌లో వామపక్షాలకు ఆశాకిరణం

విశ్లేషణ

శివ్ సహాయ్ సింగ్

సెప్టెంబరు 20న కోల్‌కతాలో జరిగిన 'ఇన్సాఫ్ ర్యాలీ'లో వేదికను నిర్మించుకోవడానికి నిర్వాహకులైన సిపిఎం విద్యార్థి, యువజన విభాగాలకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ర్యాలీకి బ్రహ్మాండంగా హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశించి సిపిఎం పశ్చిమ బెంగాల్ కార్యదర్శి మహ్మద్ సలీం మాట్లాడుతూ...ప్రభుత్వం ఈనాడు వేదికను నిర్మించుకోవడానికి అనుమతి నిరాకరించవచ్చు. కానీ మనుషులను ర్యాలీకి రాకుండా ఆపలేరని వ్యాఖ్యానించారు. గత కొద్ది మాసాలుగా, వామపక్షాలు ముఖ్యంగా సిపిఎం రాష్ట్రంలో నిర్వహించే ర్యాలీలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతున్నారు.

బెంగాల్‌లో 2021 అసెంబ్లీ ఎన్నికల తర్వాత, బిజెపి దాడిని సమర్థవంతంగా ఎదుర్కొని తృణమూల్ కాంగ్రెస్ విజయవంతంగా నిలబడడంతో రాష్ట్రంలో ప్రతిపక్షాల హవా కొద్దిగా తగ్గింది. 2021 తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లోనే కాదు, స్థానిక ఎన్నికల్లో కూడా తృణమూల్ విజయం సాధించింది. కానీ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన బిజెపి ఓటు వాటా గణనీయంగా తగ్గిపోయింది. కొన్ని సందర్భాలలో వామపక్షాలు బిజెపి కన్నా అధికంగా లేదా సమానంగా ఓట్లు సాధించాయి. ఉదాహరణకు, ఈ ఏడాది మార్చిలో బాలీగంజ్ అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి, బిజెపి అభ్యర్థి కన్నా ఎక్కువ ఓట్లు గెలుచుకుని రెండో స్థానంలో నిలిచారు.

2021 తర్వాత, పశ్చిమ బెంగాల్‌లో రాజకీయాలు అసందిగ్ధ పరిస్థితిలో వున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించినా పాలక తృణమూల్ కాంగ్రెస్ కుంభకోణాలతో పోరాడుతోంది. మరోపక్క బిజెపి తన రాజకీయ ముఖచిత్రాన్ని మార్చుకోలేకపోతోంది. ఇటువంటి పరిస్థితులు, కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి పొందేందుకు వామపక్షాలకు ఒక ఆశాకిరణాన్ని అందిస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో చనిపోయిన విద్యార్థి నేత అనీష్ ఖాన్ విషయమై సిపిఎం విద్యార్థి, యువజన విభాగాలు ఉద్యమాలు చేస్తున్నాయి. ఇటీవల,

స్కూల్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన రిక్రూట్‌మెంట్ ప్రక్రియపై తలెత్తిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో వామపక్షాల కార్యకర్తలు వీధుల్లోకి వచ్చారు. నిరసనలు నిర్వహించారు.

పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తున్నప్పటికీ, వామపక్షాలు ముఖ్యంగా సిపిఎం తన కీలకమైన మద్దతుదారులను చేరుకోవడంలో సవాల్‌ను ఎదుర్కొంటోంది. కార్మిక వర్గం, రైతులు, తేయాకు, జౌళి వంటి పరిశ్రమలతో సహా అసంఘటిత రంగాల్లోని కార్మికుల మద్దతుతో 34 ఏళ్ళ (1977-2011) పాటు పశ్చిమ బెంగాల్‌లో వామపక్షాలు అధికారంలో వున్నాయి. వామపక్ష సంఘటన ఓడిపోయి, తృణమూల్ గెలుపొందిన ఈ పదకొండేళ్ళ కాలంలో, కార్మిక సంఘాలు దాదాపుగా కనుమరుగైపోయాయి. దీంతో కార్మికులు తమ హక్కుల కోసం పోరాడడం దాదాపుగా అసాధ్యంగా మారిపోయింది. వామపక్షాలకు మద్దతునిచ్చే వర్గంలో రైతులు కూడా గణనీయమైన భాగంగా వున్నారు. తృణమూల్ పాలనలో, వామపక్షాలకు రైతులపై, ఇతర వర్గాలపై వున్న పట్టు కూడా బలహీనపడింది. వ్యవసాయ సంక్షోభం నెలకొందన్న వార్తలు వున్నప్పటికీ రైతులందరినీ సమీకరించడంలో వామపక్షాలు విఫలం అయ్యాయి.

నాయకత్వ సమస్య కూడా వుంది. అనారోగ్యం కారణంగా క్రియాశీల రాజకీయాల నుండి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య వైదొలగిన తర్వాత, అటు వృద్ధులతో పాటు ఇటు యువజన వామపక్షాల కార్యకర్తలను కూడా ఆకర్షించగల, వారికి పిలుపివ్వగల ప్రజా నాయకుడు కరువయ్యారు. కొత్తవారిని తీసుకురావడానికి సిపిఎం ప్రయత్నించింది. కానీ అదేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. కోల్‌కతా లేదా ఢిల్లీ లోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీకి చెందిన విద్యార్థి నేతలను నిలబెట్టడం వల్ల పతాక శీర్షికల్లోకి ఎక్కి వుండవచ్చు కానీ ఇటువంటి ప్రయత్నాల వల్ల పార్టీకి ఎన్నికల ప్రయోజనాలేమీ సమకూరలేదు.

వామపక్షాలకు సంబంధించి నంతవరకు చూసినట్టైతే, ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు తమ కీలకమైన మద్దతు వర్గాన్ని - కార్మిక వర్గాన్ని కలుసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయి. దక్షిణ బెంగాల్‌లో జౌళి మిల్లులు మూత పడినపుడు లేదా దూర్స్ లోని తేయాకు తోటల్లో వేతనాలివ్వడానికి తిరస్కరించినపుడు, బర్ద్వాన్ లేదా హుగ్లీలో వ్యవసాయ సంక్షోభం కారణంగా రైతులు మరణించినపుడు వారు మరింత క్రియాశీలంగా వ్యవహరించాల్సిన అవస రం వుంది. పశ్చిమ బెంగాల్‌లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేసిన పనుల కు వేతనాలు రాని కార్మికులు లక్షల్లో వున్నారు. వామపక్షాలు వారి సమస్యను చేపట్టవచ్చు.

గత నాలుగైదేళ్ళుగా, పశ్చిమ బెంగాల్‌లో బిజెపి తన పట్టును విస్తరించుకోవడం ఆరంభించినప్పటి నుండి, వామపక్షాలకు ఒకటే వ్యూహం వుంది. అది, ప్రధాని మోడీని, ముఖ్యమంత్రి దీదీని ఒకేసారి లక్ష్యంగా చేసుకోవడం. రాజకీయంగా ఇటువంటి తరహా లక్ష్యాలు వుండడం తప్పు కాకున్నా, ప్రస్తుతం ఎవరు అన్నింటి కన్నా అతి పెద్ద రాజకీయ శత్రువు అన్న విషయమై తమ మద్దతుదారులకు వామపక్షాలు స్పష్టం చేయాల్సిన అవసరం వుంది.

వామపక్షాల్లో మరింత పటిష్టమైన ఐక్యత వుండాల్సిన అవసరముంది. వాస్తవానికి, మరిన్ని వామపక్షాలు ఒక తాటిపైకి వచ్చి కార్మికుల, రైతుల హక్కులపై నిలకడగా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం వుంది.

/ 'ది హిందూ' సౌజన్యంతో /

నివాళి

తెలుగుకే వెలుగు సి.పి. బ్రౌన్



గ్రంథకర్త, వ్యాకరణవేత్త, నిఘంటు నిర్మాత, తెనుగు భాషాపోషక ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ ...డేవిడ్ బ్రౌన్ - కౌలే దంపతులకు కలకత్తాలో (10.11.1798) జన్మించాడు. కలకత్తాలో తను చదువుకున్న విద్యా సంస్థతోపాటు తండ్రి ప్రోత్సాహంతో గ్రీకు, లాటిన్, సిరియన్, అరబిక్, పారసీ, హిందుస్థానీ ప్రత్యేకించి స్థానిక భాషా పండితుల ద్వారా సంస్కృత భాషను నేర్చుకున్నాడు. అమూల్య గ్రంథ సేకరణ, పరిష్కరణ, పాఠాంతరాలను గుర్తించటం లాంటివి తన తండ్రి నుంచి నేర్చుకున్నాడు.

తండ్రి మరణించటంతో (1812 జూన్ 14న) బ్రౌన్ కుటుంబం లండన్ చేరుకుంది. ఐతే ఈస్టిండియా కొలువులో ఉండి మరణించిన వారి పిల్లలను సర్వీసులలో చేర్చుకొని ఉద్యోగాలు ఇవ్వటం కంపెనీ నియమం. అలా సి.పి. బ్రౌన్‌ని మద్రాసుకు, అతని సోదరుని బెంగాల్‌కు పంపింది ఈస్టిండియా కంపెనీ. బ్రౌన్ అక్కడ ఫోర్టు సెయింట్ జార్జి కాలేజీలో చేరాడు. వెలగపూడి కోదండరామ పంతులు గారి దగ్గర తెలుగు అక్షరాభ్యాసం చేశాడు. కాలేజి నియమం ప్రకారం ఏవైనా రెండు దక్షిణ భారతదేశ భాషలు నేర్చుకోవాలి. బ్రౌను తెలుగును, హిందుస్థానీని ఎంచుకున్నాడు.

సివిల్ సర్వీసు శిక్షణానంతరం ఇరవయ్యేళ్ళ ప్రాయంలో కడప అసిస్టెంటు కలెక్టరుగా (1820 ఆగష్టులో) ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు బ్రౌను. కడప కలెక్టరు హన్‌బరికీ తెలుగులో అనర్గళ వాక్పటిమ ఉంది. అతనిని మించి పోవాలనే కోరికతో బ్రౌను తెలుగు నేర్చుకోవటం ప్రారంభించాడు. కోర్టులోని వాదులు-ప్రతివాదులు, నేరస్తులు, పరిచారకులు తనకు పరోక్ష గురువులని బ్రౌను తన ఆత్మకథలో రాసుకున్నాడు. 1822, అక్టోబరు 22న బ్రౌను మచిలీపట్నం జిల్లా కోర్టుకు రిజిస్ట్రారుగా బదిలీ అయ్యారు. కడపలో వలే మచిలీపట్నంలో కూడా రెండు ధర్మ బడులు స్థాపించి విద్యార్థులకు తెలుగు, హిందుస్థానీ, పారసీ భాషలు నేర్పించాడు. స్వయంగా బెంగాలీ వ్యాకరణం, సంస్కృత సాహిత్య పఠనం చేసేవాడు. బ్రౌన్ ఇంటిని 'బ్రౌన్ కాలేజి' అనేవారనీ, అది ఎప్పుడూ పండితులతో, పరిష్కర్తలతో, లేఖకులతో, దుబాసీలతో వెలిగిపోయిందని ప్రఖ్యాత పరిశోధకుడు బంగోరె పేర్కొన్నారు.

ఫ్రెంచి మతగురువు అబే దుబాయ్ (1770-1848) రచించిన "హిందూ మేనర్స్, కస్టమ్స్ అండ్ సెరిమనీస్" అనే గ్రంథం చదివినప్పుడు బ్రౌన్ తొలిసారిగా వేమన గురించి తెలుసుకున్నాడు. వేమన 17వ శతాబ్దానికి చెందిన తెలుగు కవి అని, తాను పనిచేసిన కడప ప్రాంతం వాడేనని తెలిసి, సంతోషించి వేమన పద్యాల సేకరణ మొదలు పెట్టాడు. మిత్రులు, శ్రేయోభిలాషులెందరో బ్రౌనుకు తోడ్పడ్డారు. 1824లో వేమన పద్యాలను బ్రౌను ఆంగ్లం లోనికి అనువదించి స్వంత ఖర్చులతో ముద్రించాడు.

రాజమండ్రి కలెక్టరుకు హెడ్ అసిస్టెంట్ మేజిస్ట్రేట్‌గా బ్రౌను 1825లో చేరాడు. అక్కడే ఆంధ్ర మహా భారతం చదివి ఆకళింప చేసుకున్నాడు. ఆంధ్ర, గీర్వాణ ఛందో రీతులను వివరిస్తూ బ్రౌను ఒక గ్రంథాన్ని రాశాడు. 1829లో 16000 పదాలతో నిఘంటువును పూర్తిచేశాడు. శ్యామ్యూల్ జాన్సన్ ఇంగ్లీషు నిఘంటువును తెలుగులోకి తర్జుమా ప్రారంభించాడు. 1841లో బ్రౌను మద్రాసు యాక్టింగ్ పోస్టుమాస్టర్ జనరల్‌గాను, అనంతరం మద్రాసు యూనివర్సిటీ బోర్డు సభ్యునిగాను, మద్రాసు కాలేజి లిఖిత పుస్తకాల గ్రంథాలయానికి క్యూరేటర్‌గా పనిచేశాడు. ప్రభుత్వ ఉద్యోగిగా తెలుగు, హిందుస్థానీ భాషల నుంచి ఇంగ్లీషు లోకి, ఇంగ్లీషు నుండి ఆయా భాషల్లోకి అనువదించాడు.

మద్రాసు లిటరరీ సొసైటీ వారికి 1845లో తన సొంత గ్రంథాలయం నుండి 2,440 రాతపత్రులను బహూకరించాడు. బ్రౌను ఇచ్చిన గ్రంథాలే మద్రాసు ఓరియంటల్ మేన్యుస్క్రిప్ట లైబ్రెరీకి మూలాధారాలు. మద్రాసులో ఉన్నప్పుడు శిథిలమౌతున్న వేలాది కైఫీయత్తులను దళసరి కాగితంపై శుద్ధప్రతులుగా సొంత ఖర్చులతో కాపీ చేయించి - చరిత్ర రచనకు ఎంతగానో తోడ్పడ్డాడు. మద్రాసు రాష్ట్రాల్లో చెందిన జ్యుడీషియల్ రెవిన్యూ పదాలను వేలాదిగా సేకరించి లండన్ కోర్ట్ ఆఫ్ డైరెక్టర్ల కోరిక మేరకు జిల్లా డిక్షనరీని ప్రచురించాడు. 1854లో అనారోగ్య కారణంగా స్వచ్ఛంద పదవీ విరమణ చేసి లండన్ వెళ్ళిపోయాడు. లండన్‌లో కూడా అవిశ్రాంతంగా భాషాసేవ కొనసాగించాడు. 1863లో కర్నాటక క్రోనాలజీని ప్రచురించాడు. 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసర్ అయ్యాడు. అమూల్యమైన తాళపత్ర గ్రంథాలను సేకరించి, పరిష్కరించి తిరగ రాయించి ముద్రించాడు.

పండితులను గ్రామాలకు పంపి, గ్రంథసేకరణ చేయించి, పరిష్కరించి ప్రచురించాడు. దాదాపు 36 పురాణేతిహాస గ్రంథాలను, 80 శతకాలను సేకరించినట్లు తెలుస్తున్నది. ఆంధ్రులకు ప్రీతిపాత్రమైన మను, వసు చరిత్రలకు మొదటగా వ్యాఖ్యానం రాయించి ప్రచురించిన కీర్తి బ్రౌనుకే దక్కుతుంది. బ్రౌనుకు అజరామరమైన కీర్తిని తెచ్చిపెట్టింది వారు రచించిన నిఘంటువే. బ్రౌన్ కంటే ముందు ఎ.డి. కాంబెల్, మారిన్, మామిడి వెంకయ్యలు తెలుగులో నిఘంటువులు సమకూర్చినా...పండిత పామర ప్రశంసలు పొందిన నిఘంటువు బ్రౌను నిఘంటువే. తెలుగు భాషకు బ్రౌను చేసిన సేవ అమూల్యం, అనిర్వచనీయం. నేడు సి.పి.బ్రౌన్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించటం, వారి భాషా సేవకు కృతజ్ఞతలు తెల్పటం తెలుగు వారి కర్తవ్యం.

- కె. జోసఫ్,
అధ్యాపకులు, సెల్: 79954 95154

నోట్ల రద్దుపై విచారణ 24కి వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నోట్ల రద్దుపై అఫిడవిట్ దాఖలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మరింత సమయం కోరడంపై సుప్రీం కోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. "ఇది కోర్టుకు ఇబ్బందికరం" అని పేర్కొంటూ విచారణను నవంబర్ 24కి వాయిదా వేసింది. నోట్లను రద్దును సవాల్ చేస్తూ దాఖలైన 58 పిటిషన్లను బుధవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ఎస్. అబ్దుల్ నజీర్, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఎఎస్ బోపన్న, జస్టిస్ వి. రామసుబ్రమణియన్, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. గత నెలలో జరిగిన విచారణ సమయంలో ప్రభుత్వం తన అదనపు ప్రత్యుత్తరాలను దాఖలు చేసి, బుధవారం వాదనలు వినిపించాలని ధర్మాసనం ఆదేశించింది. అయితే, బుధవారం అటార్నీ జనరల్ (ఎజి) ఆర్ వెంకటరమణి ప్రతిస్పందన దాఖలు చేయడానికి మరో వారం గడువు కోరారు. దీనిపై జోక్యం చేసుకున్న జస్టిస్ నాగరత్న "సాధారణంగా రాజ్యాంగ ధర్మాసనం ఇలా వాయిదా వేయం. మేం ఎప్పుడూ ఇలా చేయం. ఇది కోర్టుకు కూడా చాలా ఇబ్బందికరం" అని వ్యాఖ్యానించారు. అనంతరం ధర్మాసనం ఎజి అభ్యర్థనను అనుమతించి, కేసును తదుపరి విచారణకు నవంబర్ 24న జాబితా చేయగా, ఈ ఏడాదిలోపు విచారణను పూర్తి చేయాలని నొక్కి చెప్పింది.

గౌతమ్ నవ్‌లాఖాకు బెయిల్‌పై నేడు తీర్పు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భీమా కోరేగావ్ కేసు నిందితుడు గౌతం నవ్‌లాఖా దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పు గురువారం వెలువరించనుంది. "ఆయనకు గృహ నిర్బంధాన్ని కస్టడీగా పరిగణించింది. ఆంక్షలుతో అనుమతి ఇస్తాం. ఆయన ఆరోగ్యం బాగాలేదు" అని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. 2020లో అక్టోబర్‌లో ఛార్జిషీట్ దాఖలు చేయశారని, విచారణలో జాప్యంపై ధర్మాసనం విచారణ వ్యక్తం చేసింది. "ఇది కొంచెం కలవరపెడుతోంది. మీ దగ్గర చాలా మెటీరియల్ ఉంటే, ఎందుకు విచారణలో జాప్యం. 70 ఏళ్ల వ్యక్తి దారుణంగా ఉన్నారు. అతను తన స్వేచ్ఛను కోల్పోతాడు" అని పేర్కొంది. 73 ఏళ్ల మానవ హక్కుల కర్యకర్త గౌతం నవ్‌లాఖా ఆగస్టు 2018లో అరెస్టు అయ్యారు. అప్పటి నుంచి కస్టడీలో ఉన్నారు. ఆయన చర్మ అలెర్జీ, దంత సమస్యలతో సహా తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్నారని, అనుమానిత క్యాన్సర్‌ను పరీక్షించడానికి కొలనోస్కోపీ చేయాల్సిన అవసరాన్ని ఉదహరించారు. బుధవారం విచారణలో కపిల్ సిబల్ జైలులో చికిత్స తీసుకొనే అవకాశం లేదని, వైద్య నివేదికలు చెబుతున్నాయని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. నవ్లాఖా అండర్ ట్రయల్‌లో ఉన్నారని, దోషి కాదని నొక్కి చెప్పారు.

శివసేన ఎంపి సంజయ్ రౌత్‌కి బెయిల్

ముంబయి : శివసేన నేత, ఎంపి సంజయ్‌రౌత్‌కి బుధవారం బెయిల్ మంజూరైంది. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన మూడు నెలల తరువాత ప్రత్యేక కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు గత నెల 21న బెయిల్ పిటిషన్‌పై తీర్పుని రిజర్వ్ చేసిన సంగతి తెలిసిందే. ముంబయిలోని రెసిడెన్షియల్ కాలనీ నవీకరణలో అక్రమాలు జరిగాయంటూ ఈ ఏడాది ఆగస్టులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఆయనను అదుపులోకి తీసుకుంది.

తమిళనాడు గవర్నర్‌ను తొలగించండి

- రాష్ట్రపతికి డిఎంకె లేఖ

చెన్నై : తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవిని ఆ పదవి నుంచి తక్షణమే తొలగించాలంటూ డిఎంకె రాష్ట్రపతికి లేఖ రాసింది. ఆర్.ఎన్. రవి గవర్నర్ పదవికి అనర్హులని, శాంతి భద్రతలకు ముప్పని లేఖలో పేర్కొంది. రాజ్యాంగాన్ని, చట్టాన్ని సంరక్షిస్తానని చేసిన ప్రమాణ స్వీకారాన్ని రవి ఉల్లంఘిస్తున్నారని, ప్రజలకు సేవ చేయనీయకుండా ప్రభుత్వాన్ని అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేసింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపడంలో అనవసరంగా, తీవ్రంగా జాప్యం చేస్తున్నారని తెలిపింది. ఆయన ప్రకటనలు ప్రభుత్వం పట్ల అసంతృప్తి పెంచే విధంగా ఉన్నాయని, కొన్ని ప్రసంగాలు విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయనిపేర్కొంది. ఆమోదం పొందాల్సిన బిల్లులు 20 వరకూ ఆయన వద్ద పెండింగ్‌లో ఉన్నాయని లేఖలో గుర్తు చేసింది.

చంద్రబాబుకు పటిష్ట భద్రత కల్పించండి

- కేంద్ర హోం మంత్రికి ఎంపి కనకమేడల లేఖ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ఎన్. చంద్రబాబు నాయుడికి పటిష్ట భద్రత కల్పించాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర హెూం శాఖ కార్యదర్శి ఎ. కె. భల్లాను టిడిపి రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన వారికి వేర్వేరుగా లేఖలు రాశారు. చంద్రబాబుకు జడ్ ప్లస్ కేటగిరి భద్రత ఉన్నా, అధికార వైసిపి క్రూరమైన రాజకీయాలతో ఆయనపై దాడులకు తెగబడుతోందని లేఖలో పేర్కొన్నారు. ఇటీవల చంద్రబాబు నందిగామలో రోడ్ షోలో ఉన్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేసి రాళ్లతో దాడి చేయించారని తెలిపారు. కుప్పం పర్యటనకు వెళ్లినప్పుడు ఆటంకం కల్పించిందని తెలిపారు.

ప్రశంసలు.. విమర్శలు

- 50వ సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రస్థానం
- నిర్భయమైన స్వరం
- పౌరుల ప్రాథమిక హక్కుల పట్ల నిబద్ధత

దత్తత తీసుకున్న అనాథ వికలాంగ అమ్మాయిలతో చంద్రచూడ్ దంపతులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ 50వ ప్రధాన న్యాయమూర్తిగా బుధవారం ప్రమాణస్వీకారం చేసిన జస్టిస్ డివై చంద్రచూడ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా అయని ఆరేళ్ల కెరీర్, ఆయన ఇచ్చిన మైలురాయి తీర్పులను శీఘ్రంగా పరిశీలించాల్సి ఉంది.న్యాయమూర్తిగా ప్రశంసలు, విమర్శలు రెండింటిని అందుకున్నప్పటికీ, దేశంలోని అత్యున్నత న్యాయాధికారి పీఠాన్ని ఆయన చేపట్టడం కోసం దేశంలోని ఎక్కువ మంది వేచి ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్‌ను కొంతమంది 'ఉదారవాద అభిమానం, ప్రగతి శీల న్యాయమూర్తి' అని పిలుస్తారు.

పౌరుల ప్రాథమిక హక్కుల పట్ల నిబద్ధత

నమ్మకం, ధైర్యంతో, పౌరుల ప్రాథమిక హక్కుల ప్రాధాన్యత పట్ల తీవ్రమైన నిబద్ధతను కలిగి ఉన్న వ్యక్తిగా ఆయన నిలిచారు. ఈ లక్షణం అతని తీర్పులలో స్పష్టమైంది. అనేక భిన్నాభిప్రాయాలు, స్ఫూర్తిదాయకమైన, సహానుభూతి పరిశీలనలతో జస్టిస్ చంద్రచూడ్ తన తీర్పులతో ప్రాథమిక హక్కులు, గోప్యత, లింగ సున్నితత్వం, మహిళల హక్కులు, ఎల్‌జిబిటిక్యూ వంటి కీలకమైన అంశాలపై తీర్పులు ఇచ్చారు.

నిర్భయమైన స్వరం

అతని మేధో సామర్థ్యానికి, అసాధారణమైన న్యాయశాస్త్ర చతురత ఒక ముఖ్యమైన లక్షణం. మహిళల హక్కులపై ప్రగతిశీల, సానుకూల దృక్పథాన్ని పెంపొందించడానికి అతని నిరంతర కృషి మరో లక్షణం. పితృస్వామ్య భావనలకు వ్యతిరేకంగా నిర్భయమైన స్వరం, కోర్టు లోపల, వెలుపల మహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషికి ప్రశంసించబడ్డారు. ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ చట్టంతో వ్యవహరించేటప్పుడు స్త్రీవాద ఆలోచనలను చేర్చమని యువ న్యాయ పట్టభద్రులకు సూచించారు. కోర్టు విచారణల సమయంలో తన ప్రశాంతమైన ప్రవర్తనతో ఆయన న్యాయ సౌభ్రాతృత్వాన్ని కూడా కాపాడారు. యువ న్యాయవాదులు తరచుగా తమకు అవకాశం ఇచ్చినందుకు, కోర్టులో వాదించడానికి వారిని ప్రేరేపించినందుకు ఆయనను అభినందిస్తారు. ఆయన మహిళలు,అట్టడుగువర్గాల హక్కులకు సంబంధించిన సమస్యల గట్టిగా స్వరం వినిపిస్తారు.

మిలీనియల్స్ ఫేవరెట్

జస్టిస్ చంద్రచూడ్ మిలీనియల్స్, యువ తరంలో కూడా ప్రాచుర్యం పొందారు. ప్రస్తుత కాలంలో యువతరం ఎంపికలు, సమ్మతి, అభిప్రాయాలను గౌరవించడం, మూసధోరణులను సవాలు చేయడ, తిరోగమన నమ్మకాల సంకెళ్లను విచ్ఛిన్నం చేయడం, ప్రగతిశీల దృక్పథం వంటివాటికి ప్రాధాన్యతనిస్తు0ది. జస్టిస్ చంద్రచూడ్ తీర్పులలో ఈ అంశాలు చాలా వరకు స్పృశించాయి.

ముఖ్యమైన తీర్పులు

జస్టిస్ చంద్రచూడ్ అనేక తీర్పులు ఇచ్చారు. అందులో కొన్ని ముఖ్యమైన తీర్పులు ఇలా ఉన్నాయి. ఆరేళ్లలో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రచూడ్ 513 తీర్పులు రాయగా, 1,057 ధర్మాసనాల్లో సభ్యుడిగా ఉన్నారు. అత్యధిక సంఖ్యలో జస్టిస్ చంద్రచూడ్ తీర్పులు సర్వీస్ (94), క్రిమినల్ (89) కేసుల్లో ఉన్నాయి. అయితే రాజ్యాంగ సమస్యలకు (45) సంబంధించిన సందర్భాల్లో ఆయన అత్య0త ప్రభావవంతమైన తీర్పులు రాశారు. గోప్యతా హక్కుపై తీర్పుః ఆగస్టు 2017లో సుప్రీంకోర్టు 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం గోప్యత హక్కును ప్రాథమిక హక్కుగా ఏకగ్రీవంగా పేర్కొంది. జస్టిస్ చంద్రచూడ్ తన తరపున, మరో ముగ్గురు న్యాయమూర్తుల తరపున రూపొందించిన ప్రధాన తీర్పు. గోప్యత మనిషి గౌరవానికి అవసరమైనది. ఈ తీర్పుతో తన తండ్రి, మాజీ సిజెఐ వైవి చంద్రచూడ్ ప్రఖ్యాత ఎడిఎం జబల్పూర్ కేసులో ఇచ్చిన తీర్పును తిప్పికొట్టారు.

సెక్షన్ 377లోని కొన్ని నిబంధనలను కొట్టివేయడంతో స్వలింగ సంపర్కాన్ని లింగాన్ని నేరంగా పరిగణించని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ చంద్రచూడ్ కూడా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ తన తీర్పులో 158 ఏళ్ల ఎల్‌జిబిటి కమ్యూనిటీ తిరస్కరణ, అవమానాలను అనుభవించడానికి చాలా సుదీర్ఘమైన కాలమని పేర్కొన్నారు. వాస్తవానికి, గర్భస్రావం చట్టాలపై ఇటీవల ఇచ్చిన తీర్పులో జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనం సిఐఎస్-జెండర్ మహిళలకు మాత్రమే పరిమితం కాదని, గర్భాలను సురక్షితంగా వైద్యపరమైన తొలగింపుకు అవసరమయ్యే అందరికీ వర్తిస్తుందని తెలిపింది. లెఫ్టినెంట్ గవర్నర్ ఢిల్లీ కార్యనిర్వాహక అధిపతి కాదని చంద్రచూడ్ తీర్పులో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం కార్యనిర్వాహక వర్గంలో ఒక ఆవశ్యక భాగం కనుక, దానికి ముఖ్యమంత్రి, మంత్రిమండలి నాయకత్వం వహించాలి. లెఫ్టినెంట్ గవర్నర్ ముఖ్యమంత్రి సలహాకు కట్టుబడి ఉంటారని, రాజ్యాంగం ప్రకారం స్వతంత్ర అధికారం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.

2018లో ఆధార్ చట్టాన్ని సమర్థించిన మెజారిటీ రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై జస్టిస్ డివై చంద్రచూడ్ భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. మనీ బిల్లుగా ఆమోదించినందున ఆధార్ చట్టం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఈ చట్టం వ్యక్తిగత గోప్యత, స్వతంత్రత ప్రభావితం చేస్తోందని పేర్కొన్నారు. శబరిమల తీర్పులో జస్టిస్ చంద్రచూడ్ కూడా ధర్మాసనంలో భాగం కాగా, ఋతుస్రావ వయస్సులో ఉన్న మహిళలకు ప్రవేశాన్ని నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. భీమా కోరేగావ్‌లో ఐదుగురు కార్యకర్తలను అరెస్టు చేసిన కేసులో, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడానికి నిరాకరించిన కేసులో జస్టిస్ చంద్రచూడ్ అసమ్మతి తీర్పు ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో అసమ్మతి ప్రాముఖ్యతపై తన బలమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. అసమ్మతి ఒక శక్తివంతమైన ప్రజాస్వామ్యానికి చిహ్నమని, ప్రజాదరణ లేని కారణాలను చేపట్టేవారిని హింసించడంతో ప్రతిపక్షంలో ఉన్న గొంతులను మూయించలేమని ఆయన అన్నారు.

సైన్యంలో మహిళలకు శాశ్వత కమిషన్ మంజూరు చేయాలని ఆదేశిస్తూ జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. మరో కీలక తీర్పులో కమాండ్ నియామకాల నుంచి మహిళలను పూర్తిగా మినహాయించడం అన్యాయమని, రాజ్యాంగ ఉల్లంఘన అని పేర్కొంది. మరో అడుగు ముందుకేసి జస్టిస్ చంద్రచూడ్ తన తీర్పులో జెండర్ రోల్ స్టీరియోటైప్స్ గురించి మాట్లాడుతూ సైన్యంలో నిజమైన సమానత్వాన్ని తీసుకురావడానికి మనస్తత్వాలలో మార్పు అవసరమని అన్నారు. ఐపిసి సెక్షన్ 497ను కొట్టివేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో జస్టిస్ చంద్రచూడ్ పితృస్వామ్య సామాజిక విలువలు, చట్టపరమైన నిబంధనలు దేశంలోని మహిళలు రాజ్యాంగ హక్కుల అమలును మరింత అడ్డుకోకుండా చూడాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఒక మహిళ తన ఏజెన్సీ, స్వయం ప్రతిపత్తి, గౌరవాన్ని కోల్పోయినందుకు సెక్షన్ 497ను వినాశకరమైనదిగా ఆయన అభివర్ణించారు. లైంగిక నియంత్రణ, స్త్రీ ద్వేషం, పితృస్వామ్య భావనలు ఒక వ్యక్తికి అంతర్గతంగా ఉన్న గౌరవాన్ని గుర్తించిన రాజ్యాంగ వ్యవస్థలో స్థానం లేదని ఆయన అన్నారు.

జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పునరుత్పత్తి, శారీరక స్వయంప్రతిపత్తిపై మహిళల హక్కుకు సంబంధించి ఒక కీలకమైన తీర్పును ఇచ్చింది. వివాహిత, అవివాహితులైన మహిళలందరూ సురక్షితమైన, చట్టబద్ధమైన గర్భస్రావానికి అర్హులని పేర్కొంది. మహిళల హక్కులకు సంబంధించిన మరో ముఖ్యమైన తీర్పులో జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల అత్యాచార కేసుల్లో రెండు వేలి పరీక్షను ఖండించింది.

కోవిడ్-19 సంక్షోభ సమయంలో ప్రజల కష్టాలను తీర్చడానికి జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనం అనేక ఆదేశాలు జారీ చేసింది. కరోనా రెండో దశను "జాతీయ సంక్షోభం" అని పేర్కొంది. ఇటీవల, జస్టిస్ చంద్రచూడ్ అప్పటి సిజెఐ జస్టిస్ యుయు లలిత్ తరువాత అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా సర్క్యులేషన్ పద్ధతితో న్యాయమూర్తుల నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. సెప్టెంబర్ 30న ఆయన నేతృత్వంలోని ధర్మాసనం దసరా సెలవుల ప్రారంభానికి ముందు బోర్డును క్లియర్ చేయడానికి 75 కేసులను విచారించడానికి సుప్రీం కోర్టు సాధారణ పనివేళలకు మించి ఐదు గంటల వరకు రాత్రి 9:10 గంటల వరకు కూర్చోవడం ఆయన బాధ్యతపై దక్షతను స్పష్టం చేసింది.

ఆయన ముందున్న సవాళ్లు

జస్టిస్ చంద్రచూడ్ ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న అనేక ఉన్నత ప్రొఫైల్ కేసులు ఉన్నాయి. ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం చట్టబద్ధత, ఎన్నికల బాండ్లు వంటి కేసులు ఆయన ముందున్న సవాళ్లు. సుప్రీం కోర్టు ఇ-కమిటీకి చైర్మన్‌గా జస్టిస్ చంద్రచూడ్ న్యాయ వ్యవస్థను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి లైవ్ స్ట్రీమింగ్, కోర్టు ప్రొసీడింగ్‌ల రికార్డింగ్ కోసం డ్రాఫ్ట్ మోడల్ నియమాల ప్రచురణను పర్యవేక్షించారు. ప్రత్యక్ష ప్రసారాన్ని అనుమతించిన స్వప్నిల్ త్రిపాఠి కేసు (2018)లో అతను కీలక నిర్ణయంలో భాగమయ్యాడు. ఈ ప్రక్రియను సంస్థాగతీకరించడానికి కోర్టు ప్రయత్నిస్తోందని సూచించాడు. ఖాళీలను భర్తీ చేయడం కూడా ఆయన ముందున్న సవాలుగానే చెప్పాలి. కొలీజియం అధిపతిగా ఆయన దేశంలోని అన్ని హైకోర్టులు, సుప్రీంకోర్టులో ఖాళీలను కూడా భర్తీ చేయాల్సి ఉంది. 2022 అక్టోబర్ 1 నాటికి దేశంలోని 25 హైకోర్టుల్లో 772 మంది న్యాయమూర్తులు ఉన్నారు. మొత్తం 1,108 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉండగా, 336 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఆయన పదవీ కాలంలో మొత్తం 34 మంది న్యాయమూర్తులలో సగం మంది మాత్రమే పనిచేస్తున్న సుప్రీం కోర్టుకు 17 మంది న్యాయమూర్తులను నియమించే బాధ్యత ఆయనపై ఉంటుంది.

ముస్లింలకు తప్ప.. మిగతావారికి పౌరసత్వం

- 1414మంది విదేశీయులకు భారత పౌరసత్వం జారీచేసిన కేంద్రం
- 9 రాష్ట్రాల్లో 31 జిల్లాల్లో అమలు

న్యూఢిల్లీ : మోడీ సర్కార్ ముస్లిం మైనార్టీల పట్ల కక్షసాధింపు చర్యల్ని మరింత ముందుకు తీసుకుపోతోంది. విదేశాల నుండి వచ్చిన ముస్లిం మైనార్టీలకు పౌరసత్వం జారీచేసే ఉద్దేశం లేదని మరోమారు వెల్లడించింది. ఏప్రిల్ 2021- డిసెంబర్ 31, 2021 మధ్యకాలంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన హిందు, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీ, క్రైస్తవ..మతాలకు చెందిన 1414 మందికి భారత పౌరసత్వం అందజేసినట్టు కేంద్ర హోంశాఖ తాజాగా ఒక నివేదిక విడుదల చేసింది. విదేశీపౌరులైన హిందు, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీ, క్రైస్తవ..మతాలకు చెందిన మైనార్టీలకు (ముస్లింలు తప్ప) భారత పౌరసత్వం జారీచేసే అధికారాన్ని 9 రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శకులకు, ఆ రాష్ట్రాల్లోని 31 జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇచ్చినట్టు నివేదిక పేర్కొన్నది. పౌరసత్వ చట్టం-1955 ప్రకారం 1414మందికి భారత పౌరసత్వం అందజేశామని, గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, మహారాష్ట్రలో చట్టపరమైన అధికారాల్ని ఉపయోగించామని తెలిపింది. విదేశాల్లోని మైనార్టీలకు భారత పౌరసత్వం జారీచేయటంలో మోడీ సర్కార్ తీసుకొచ్చిన 'సీఏఏ' (పౌరసత్వ సవరణ చట్టం) దేశవ్యాప్తంగా అల్లకల్లోలం రేపింది. కేంద్ర హోంశాఖ తాజా నివేదిక ప్రకారం, 1955నాటి పౌరసత్వ చట్టాన్ని అనుసరించి విదేశీ మైనార్టీలకు పౌరసత్వం జారీచేసింది. సీఏఏను కేంద్రం 2020లో తీసుకొచ్చినా, ఈ చట్టం అమలుకు సంబంధించి నిబంధనల రూపకల్పన పూర్తిచేయలేదు. అయినప్పటికీ 1955 పౌరసత్వ చట్టాన్ని ప్రస్తావిస్తూ సీఏఏను అమల్లో పెడుతోంది. తాజాగా మరో రెండు రాష్ట్రాల్లోని 13 జిల్లాల కలెక్టర్లకు పౌరసత్వం జారీచేసే అధికారాల్ని కల్పించింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన హిందు, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీ, క్రైస్తవ..మతాలకు చెందిన వారికి మాత్రమే పౌరసత్వం అందజేయాలని జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర హోంశాఖ కార్యదర్శులకు ఇచ్చిన ఆదేశాల్లో పేర్కొన్నది. ఇందుకు సంబంధించి కేంద్రం విడుదల చేసిన జిల్లాల జాబితాలో గుజరాత్‌లోని ఆనంద్, మెహసానా జిల్లాలున్నాయి.

రెండు రోజుల్లో నాలుగు రాష్ట్రాలు
ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌లో ఏడు ప్రాజెక్టుల్లో రూ.10,500 కోట్ల విలువ పనులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ నెల 11, 12ల్లో నాలుగు రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటించనున్నారు. ఈ మేరకు బుధవారం ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎంఒ) కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రధాని మోడీ పర్యటనకు సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేసింది. నవంబర్ 11న ఉదయం 9:45 గంటలకు బెంగళూరులోని కర్ణాటక అసెంబ్లీ (విధాన సౌధ్)లో సన్యాసి కవి కనక దాసు, మహర్షి వాల్మీకి విగ్రహాలకు ప్రధాని పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు బెంగళూరులో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3:30 గంటలకు తమిళనాడులోని దిండిగల్‌లో గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవ వేడుకలకు ప్రధాని హాజరవుతారు.నవంబర్ 12న ఉదయం 10:30 గంటలకు ప్రధాని మోడీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో బహుళ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3:30 గంటలకు తెలంగాణాలోని రామగుండంలో ఉన్న ఆర్‌ఎఫ్‌సిఎల్ ప్లాంట్‌ను ప్రధాని సందర్శిస్తారు. ఆ తరువాత సాయంత్రం 4:15 గంటలకు రామగుండం వద్ద బహుళ ప్రాజెక్టులకు ప్రధాని మోడీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు.

ఏపిలో ఏడు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభం

రాష్ట్రంలో రూ.3,750 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించనున్న ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ రాయ్‌పూర్-విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్‌లో ఏపి విభాగానికి ఆయన శంకుస్థాపన చేస్తారు. విశాఖపట్నంలోని కాన్వెంట్ జంక్షన్ నుండి షీలా నగర్ జంక్షన్ వరకు ప్రత్యేక పోర్ట్ రోడ్డుకు కూడా ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు. శ్రీకాకుళం-గజపతి కారిడార్‌లో భాగంగా రూ.200 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఎన్‌హెచ్-326ఎలోని నరసన్నపేట నుండి పాతపట్నం సెక్షన్‌ను కూడా ఆయన జాతికి అంకితం చేస్తారు. ఒఎన్‌జిసి యు-ఫీల్డ్ ఆన్‌షోర్ డీప్ వాటర్ బ్లాక్ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేస్తారు. ఇది రూ.2,900 కోట్లకు పైగా వ్యయంతో అభివృద్ధి చేశారు. దాదాపు 6.65 ఎంఎంఎస్‌సిఎండి సామర్థ్యంతో గెయిల్ శ్రీకాకుళం అంగుల్ సహజ వాయువు పైప్‌లైన్ ప్రాజెక్ట్‌కు ఆయన శంకుస్థాపన చేస్తారు. రూ.2,650 కోట్లకు పైగా వ్యయంతో 745 కిలో మీటర్ల పొడవున ఈ పైప్‌లైన్‌ను నిర్మించనున్నారు. నేచురల్ గ్యాస్ గ్రిడ్ (ఎన్‌జిజి)లో భాగంగా ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలోని వివిధ జిల్లాల్లో ఇల్లు, పరిశ్రమలు, వాణిజ్య యూనిట్లు, ఆటోమొబైల్ రంగాలకు సహజ వాయువును సరఫరా చేయడానికి పైప్‌లైన్ కీలకమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు ఈ పైప్‌లైన్ సహజ వాయువును సరఫరా చేస్తుంది.

దాదాపు రూ.450 కోట్ల వ్యయంతో చేపట్టనున్న విశాఖపట్నం రైల్వేస్టేషన్ పునరాభివృద్ధికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. పునరాభివృద్ధి చేయబడిన స్టేషన్ రోజుకు 75,000 మంది ప్రయాణీకులను అందిస్తుంది. ఆధునిక సౌకర్యాలను అందించడంతో ప్రయాణీకుల అవసరాలను మెరుగుపరుస్తుంది.

'ది కేరళ స్టోరీ' సినిమాతో రాష్ట్రంపై దుష్ప్రచారం

- కేంద్ర హోం మంత్రికి ఎంపి జాన్ బ్రిట్టాస్ లేఖ
- కేరళలో కేసులు నమోదు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బహుళ ఆలోచనలకు, భిన్నత్వంలో ఏకత్వానికి మారు పేరుగా నిలిచే కేరళపై హిందూ మతోన్మాద శక్తులు దుష్ప్రచారానికి ఒడిగట్టాయి. కేరళకు చెంఇన 32 వేల మంది హిందూ, క్రైస్తవ మహిళలు ఇస్లాం మతం స్వీకరించి ఐఎస్ఐఎస్‌లో చేరారని, కేరళ ఇస్లామిక్ రాష్ట్రంగా ఉందని దుష్ప్రచారం చేస్తూ ది కేరళ స్టోరీ పేరుతో హిందీ సినిమా తీశారు. దీనికి సంబంధించిన టీజర్‌ను ఈ నెల 3న విడుదల చేశారు. ఈ సినిమాకు సంఘపరివార్ సానుభూతి పరులుగా ఉన్న సుదీప్తో సేన్ దర్శకత్వం వహించగా, విపుల్ అమృతలాల్ షా నిర్మాతగా వ్యవహిరిస్తున్నారు. ఐఎస్ఐఎస్ (ఇస్లామిక్ స్టేట్స్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా) తీవ్రవాద శ్రేణులలో చేరడానికి కేరళ నుండి 32,000 మంది మహిళల హృదయ విదారక కల్పిత కథలను ఈ చిత్రంలో పేర్కొన్నారు. కేరళ నుంచి ఐఎస్ఐఎస్‌లో చేరిన వారిలో చాలా మంది ముస్లిం మహిళలు తీవ్రవాద సంస్థ ఐఎస్ఐఎస్‌కు వెళ్లాలనే ఉద్దేశ్యంతో మతం మార్చుతున్నట్లు చిత్రంలో తెలిపారు. అంతర్జాతీయ సరిహద్దు ముందు ఒక ముస్లిం మహిళ తన కథను వివరిస్తున్నట్లు ట్రైలర్‌లో చూపబడింది. ఆ పాత్రలో నటించిన నటి అదా శర్మ సరిహద్దు వద్ద మాట్లాడే వీడియోను టీజర్‌గా విడుదల చేశారు. అందులో ఇంతకుముందు తాను షాలినీ ఉన్ని కృష్ణన్‌గా ఉండేదాన్ని, నర్సుగా ప్రజలకు సేవ చేయాలనుకునేదాన్ని, ఆమె బలవంతంగా ఇస్లాం మతంలోకి మార్చినట్లు తెలుపుతుంది. ఈ సినిమాను నిషేధించాలని తమిళనాడుకు చెందిన జర్నలిస్టు అరవిందక్ష్యన్ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఫిర్యాదు చేశారు. పినరయి విజయన్ ఈ కేసును రాష్ట్ర డిజిపికి పంపారు. రాష్ట్ర డిజిపి సైబర్ సెల్‌కు పంపింది. సైబర్ సెల్ ప్రాథమిక విచారణ జరిపి కేసు నమోదు చేసింది. అలాగే సిపిఎం రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ది కేరళ స్టోరీ సినిమా టీజర్ తప్పుడు ప్రచారం చేస్తోందని, ఇది కేరళ పరువు తీయడమే కాకుండా సామరస్యం, లౌకికవాదం, జాతీయ ఐక్యతకు ముప్పు తెస్తోందని లేఖలో పేర్కొన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో పాటు కేంద్ర సమాచార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్‌ను కూడా కోరారు.

జీతం అడిగినందుకు గిరిజన వ్యక్తిపై దాడి

అగర్తల : జీతం బకాయిని చెల్లించాలని కోరిన ఓ గిరిజన వ్యక్తిపై యజమాని ఐరన్ రాడ్‌తో దాడి చేశాడు. త్రిపుర రాజధాని అగర్తలలో ఈ దారుణం జరిగింది. ధలై జిల్లాకు చెందిన గిరిజన వ్యక్తి సుర్జీత్ త్రిపుర అప్పు సాహా గార్మెంట్ షోరూంలో పనిచేశాడు. కొద్ది రోజుల క్రితం అతను పనిమానేశాడు. పెండింగ్‌లో ఉన్న నెల జీతాన్ని చెల్లించాలంటూ సాహాను అడిగాడు. దీనికి ఆగ్రహించిన సాహా, మరో ఉద్యోగి దేవ్‌లతో కలిసి అతనిపై దాడి చేశాడు. ఈ దాడిని ట్రైబల్ పార్టీ సహా అనేక ప్రతిపక్ష పార్టీలు ఖండించాయి. మాకు న్యాయం కావాలంటూ రాష్ట్ర గిరిజన పార్టీ టిపిఆర్ఎ మోతా చీఫ్ ప్రద్యోత్ మానిక్యా డిమాండ్ చేశారు. యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే తన కార్యకర్తలతో పోలీస్ స్టేషన్ ఎదుట ర్యాలీ చేపడతామని హెచ్చరించారు.

బోయినపల్లి అభిషేక్ బెయిల్‌పై నేడు తీర్పు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన బోయినపల్లి అభిషేక్ బెయిలుపై సిబిఐ ప్రత్యేక కోర్టులో వాదనలు ముగిశాయి. సోమవారం ఆదేశాలు వెలువరిస్తామని ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంకె నాగపాల్ తెలిపారు. అభిషేక్ బోయినపల్లి, విజయ్‌నాయర్‌ల బెయిలుపై విచారణ సందర్భంగా సిబిఐ తరపు న్యాయవాది వాదనలు వినిపిసూ.. కేసు దర్యాప్తు కీలక దశలో ఉన్నందున అభిషేక్‌కు బెయిలు ఇస్తే సాక్ష్యాలు తారుమారు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. 30 రోజులుగా జైలులోనే ఉన్నారని అభిషేక్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. నగదు లావాదేవీలన్నీ చట్టబద్ధంగానే జరిగాయని వివరించారు. నగదు లావాదేవీలు జరిగిన మాట వాస్తవమే కదా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఆంధ్రప్రభ పబ్లికేషన్ సబ్సిడరీ ఇండియా ఎహెడ్ ఛానల్ లోగోను కొనుగోలు చేస్తే ఆంధ్రప్రభలోనూ అభిషేక్‌కు వాటా ఉందనడం సరికాదని తెలిపారు. ఆంధ్రప్రభ ఖాతాలో రూ.1.75 కోట్ల జమ చేయడానికి తమకూ సంబంధం లేదని పేర్కొన్నారు. 47 రోజులుగా సంబంధం లేని వ్యక్తిని అరెస్టు చేసి విచారిస్తున్నారని విజయ్ నాయర్ తరపు న్యాయవాది తెలిపారు.

ఇంగ్లండ్‌లో పెరుగుతున్న భారత్ జనాభా

లండన్ : విదేశాల్లో ప్రవాస భారతీయుల జనాభా క్రమంగా పెరుగుతున్నట్లు ఇటీవల అనేక అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్న సంగతి తెలిసిందే. ఇంగ్లండ్‌లోనూ భారతీయుల జనాభా పెరిగినట్లు ఒక తాజా నివేదిక పేర్కొంది. ఇక్కడ నివసిస్తోన్న వారిలో 1.5శాతం భారతీయులే అని తెలిపింది. ఇంగ్లండ్, వేల్స్‌లో నివసిస్తోన్న ప్రతి ఆరుగురిలో ఒకరు విదేశాల్లో పుట్టినవారేనని తెలిపింది.

బ్రిటన్ జాతీయ గణాంక కార్యాలయ (ఓఎన్ఎస్) నివేదిక-2022 ప్రకారం ఇంగ్లండ్, వేల్స్ జనాభాలో బ్రిటన్ బయట జన్మించిన వారి సంఖ్య కోటికి చేరుకుంది. గడిచిన పదేళ్లలో వీరి సంఖ్య 25లక్షలు పెరిగింది. ఈ జాబితాలో భారత్ మొదటి స్థానంలో ఉంది. అక్కడ 9,20,000 మంది భారతీయులుండగా.. తర్వాతి స్థానంలో పోలండ్ (7,43,000), పాకిస్థాన్ (6,24,000) ఉన్నారు. అలాగే, లండన్‌లో ప్రతి పది మందిలో నలుగురు బ్రిటన్ బయట జన్మించినవారే కావడం విశేషం. అయితే, గత పదేళ్లలో బ్రిటన్‌కు వలస వచ్చిన వారి జాబితాలో మాత్రం రొమేనియా తొలిస్థానంలో ఉంది. 2011లో వారి సంఖ్య 80 వేలు ఉండగా.. ప్రస్తుతం 5లక్షల 39వేలకు చేరింది. రొమేనియా నుంచి వలస వచ్చే పౌరులపై ఉన్న ఆంక్షలను 2014లో ఎత్తివేసిన తర్వాత ఈ సంఖ్య గణనీయంగా పెరిగినట్లు అంచనా. వీటితోపాటు ఐర్లాండ్, బంగ్లాదేశ్, నైజీరియా, జర్మనీ, దక్షిణాఫ్రికా నుంచి వలసలు పెరగగా.. అమెరికా, జమైకా నుంచి తగ్గినట్లు సర్వేలో వెల్లడైంది.

బ్రిటన్ మంత్రి రాజీనామా

లండన్ : ఇంగ్లండ్‌లో ఇటీవలే కొలువుతీరిన రిషి సునాక్ ప్రభుత్వంలో ఒక మంత్రి రాజీనామా చేశారు. ఒక పార్లమెంట్ సభ్యుడిని బెదిరించారనే ఆరోపణలతో మంత్రి గవిన్ విలియమ్సన్ పదవిని వదులుకోవాల్సి వచ్చింది. తోటి పార్లమెంట్ సభ్యుడికి గవిన్ బెదిరింపులతో కూడిన సందేశం పంపారంటూ ఇటీవల ఒక మీడియా సంస్థ కథనాన్ని ప్రచురించింది. ఈ తర్వాత ఓ సీనియర్ సివిల్ సర్వెంట్ కూడా గవిన్ ప్రవర్తనపై తీవ్ర ఆరోపణలు చేశారు. తన సిబ్బందిని గొంతు కోసుకోవాలని, కిటికీలోంచి దూకాలంటూ బెదిరించేవాడని తెలిపారు. దీంతో మంత్రి గవిన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో గవిన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. క్షమాపణలు తెలుపుతూ ట్వీట్ చేశారు. విచారణకు సహకరిస్తానని వెల్లడించారు. గతంలో జరిగిన వాటిని వక్రీకరిస్తూ విమర్శలు చేస్తున్నారని తెలిపారు.

అంగుళం భూమి కూడా వదులుకోం : జెలెన్‌స్కీ

కీవ్ : ఉక్రెయిన్ దళాలు ఒక్క అంగుళం భూమిని కూడా యుద్ధంలో వదులుకోవని ఆ దేశ అధ్యక్షులు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. తూర్పు దొనెట్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ దళాలు ఒక నగరంలోకి ట్యాంకులతో ప్రవేశించినట్లు రష్యా అధికారులు ప్రకటించిన నేపథ్యంలో జెలెన్‌స్కీ ఈ ప్రకటన చేశారు. రష్యన్లు కూడా రోజూ ఈ ప్రాంతంలో భీకరదాడులు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఉక్రెయిన్ సేనల దాడుల్లో రష్యా దళాలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయని తెలిపారు. అలాగే ఖేర్సన్ నగరంలో రష్యా దళాలు దోపిడీలకు పాల్పడుతున్నాయని, మౌలిక వసతులను ధ్వంసం చేస్తున్నాయని ఉక్రెయిన్ పేర్కొంది. దోచుకొన్న సామగ్రిని ట్రక్కులపై రష్యాకు తరలిస్తున్నారని, నగరంలోని మ్యూజియం నుంచి కళాఖండాలను రష్యన్లు దొంగిలించినట్లు ఉక్రెయిన్ ఆరోపించింది.

ఆరువేల మంది పాలస్తీనియన్ల అక్రమ నిర్బంధం

జెరూసలెం : పాలస్తీనియన్‌లపై దాడులు గతంలో కన్నా ఈ ఏడాది మరింత తీవ్రమయ్యాయి. సుమారు ఆరువేలమంది పాలస్తీనియన్‌లను నిర్బంధించగా, వీరిలో 739 మంది మైనర్లు, 141 మంది మహిళలు ఉన్నారని పాలస్తీనియన్ ప్రిజనర్స్ సొసైటీ (పిపిఎస్) ఓ ప్రకటనలో పేర్కొంది. గతంతో పోలీస్తే ఈ ఏడాది ఖైదీలు, వారి కుటుంబాలపై దుర్వినియోగ చర్యలు అధికమయ్యాయని తెలిపింది. నిర్బంధించిన వారిని అన్యాయంగా హత్య చేయడం, కాల్చి చంపడం వంటి చర్యలు తీవ్రంగా పెరిగాయని పిపిఎస్ తెలిపింది. ఈ ఏడాది పాలస్తీనా పౌరులకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ ఆక్రమణదారులు మొత్తం 1829 మందిపై 'అడ్మినిస్ట్రేటివ్ డిటెన్షన్' (విచారణ లేకుంటా నిర్బంధం) ఆదేశాలు జారీ చేసిందని, జెరూసలెంలో అత్యధికంగా 2,700 మందిని నిర్బంధించినట్లు వెల్లడించింది. గాయపడిన ఖైదీలకు సరైన వైద్య చికిత్స అందించడం లేదని, ఇజ్రాయిల్ జైళ్లలో వారి పరిస్థితి దయనీయంగా మారిందని తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
నం. 13/2022-23, ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు తేది: 07.11.2022,
కార్యపాలక ఇంజనీరు, పి.ఆర్.ఐ.డివిజన్, ఒంగోలు పరిధిలోని జిపిజిఎఫ్ నిధుల నుండి మంజూరైన 3 పనులకు అంచనా విలువ: రూ. 85.00 లక్షలకు గాను ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ లభ్యమగు తేది: 14.11.2022, సా.5గం.ల నుండి. పూర్తి వివరాలు www.apeprocurement.gov.in లో చూడగలరు.
సం/- కార్యపాలక ఇంజనీరు, పి.ఆర్.ఐ. డివిజన్, ఒంగోలు
DIPRNo.6647/CL/ADVT/1/1/2021-22

మీకోసం

పిల్లలకు కాల్షియం సంవృద్ధిగా అందాలంటే ప్రతిరోజూ ఉదయం అర చెంచా, సాయంత్రం అర చెంచా నువ్వులను నమిలి తినేలా అలవాటు చేయాలి. నువ్వుండలు తిన్నా మంచిదే.

జీవన సౌరభం

మూఢ విశ్వాసాలను, హేతువాదానికి నిలబడని వాదనలను నమ్మకూడదు. సమాజం చైతన్యవంతం కావాలంటే కాలానుగుణంగా సాగిపోవాలి.

డబ్బు విలువ



రామాపురంలో రేఖ పదవ తరగతి చదువుతున్న అమ్మాయి. తనకి చిన్నప్పటి నుంచి పొదుపు చేయడం అలవాటు. డబ్బులు, ఆహార పదార్థాలు, వస్తువులు వృధా కాకుండా జాగ్రత్తగా వాడేది. రేఖను క్లాసు పిల్లలు పిసినారిది అంటూ హేళన చేసేవారు. రేఖ అవేమి పట్టించుకునేది కాదు.

ఒకరోజు కొందరు మిత్రులు రేఖ దగ్గరకు వచ్చి 'మేము సినిమాకు వెళ్తున్నాం. నువ్వు మాతో వస్తావా?' అని అడిగారు. అప్పుడు రేఖ 'కొద్దిరోజులు పోతే ఆ సినిమా టీవీలో వస్తుంది. అవే డబ్బులు దాచుకుంటే ఎప్పుడైనా ఉపయోగపడతాయి' అన్నది. 'రేఖను అడగడం మన తప్పు, తాను రాకపోగా మనల్ని వెళ్లనివ్వకుండా ఆపాలని ప్రయత్నిస్తుంది. పదండి మనం వెళ్దాం' అని వారు వెళ్ళిపోయారు .

కొన్ని రోజులు గడిచాయి. ఒకరోజు రేఖ వాళ్ళ వీధిలోని వారు అందరూ పెళ్లికి వెళ్లారు. ఒక ముసలి తాత ఇంటి దగ్గరే ఉన్నాడు. రేఖ పదవ తరగతి కావటంతో బడికి వెళ్ళింది. ఆ రోజు రేఖ బడి నుంచి ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు వీధిలోని తాత గుండెపోటుతో కిందపడిపోయారు. రేఖ వెంటనే ఆ తాత దగ్గరకు వెళ్ళింది. తాత ఏమైంది? మీ ఇంట్లో వాళ్ళు లేరా? అని అడిగింది. అప్పుడు ఆ తాత లేరు..? అని చేతి సైగతో చెప్పాడు. తాత ప్రాణాలను కాపాడాలని రేఖ అనుకుంది. తాను కొన్ని రోజులుగా పొదుపుగా దాచుకున్న డబ్బులతో తాతను హాస్పిటల్‌కి తీసుకువెళ్లింది. వెంటనే వైద్యం అందింది. తాత ప్రాణాలతో బయటపడ్డాడు.

విషయం తెలుసుకున్న తాత కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు వచ్చారు. జరిగిందంతా తెలుసుకున్నారు. రేఖ ఇన్ని రోజులుగా పొదుపు చేస్తూ ఉంటే మేము పిసినారితనం అని వెక్కిరించాము. మమ్మల్ని క్షమించు అంటూ రేఖను మిత్రులు అభినందించారు. అప్పటినుంచీ ఆ వీధిలో పిల్లలు, మిత్రులూ దుబారా ఖర్చు తగ్గించి, పొదుపు చేయడం ప్రారంభించారు.

- కె. రేవతి
పదవ తరగతి, జడ్పీ స్కూలు, రాయాలాపూర్,
రామాయం పేట, మెదక్ జిల్లా,
9441762105.



ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.

నేను చేసిన బొమ్మ

పిల్లలూ, పాలిథిన్ బాల్స్‌తో అక్షరాలు చేశాను. బాగున్నాయి కదూ!

- ఎగంటి మహోతస్వి,
1వ తరగతి,
కరీంనగర్.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మేం పిల్లలం.. అల్లరి చేస్తాం..మళ్లీ మళ్లీ...

పిల్లల్లారా..
రారండి.. అందరూ
రారండి.. అదిగో అక్కడ పెద్దలందరూ
పిల్లల గురించి మాట్లాడుతారంట..
మనమూ విందాం పదండి..

'పిల్లలు బాగా అల్లరి చేస్తున్నారు. పెంకిఘటాల్లా తయారయ్యారు. అడిగిందల్లా ఇవ్వాల్సిందేనన్న పేచీలు ఎక్కువవుతున్నాయి. పిచ్చిపిచ్చి ప్రశ్నలతో చికాకు తెప్పిస్తున్నారు. పెద్దలంటే బొత్తిగా భయం లేకుండా పోతోంది. నలుగురిలోకి తీసుకెళ్లాలంటే భయంగా ఉంటోంది. పరువు తీసేస్తున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఎదురు సమాధానం చెబుతున్నారు. సినిమాలు, సీరియళ్ల ప్రభావం ఎక్కువై ముదురు మాటలు మాట్లాడుతున్నారు. చిన్న చిన్న పనులు కూడా మనమే చేయాలి. రెండు దెబ్బలు కొట్టైనా దార్లోకి తెచ్చుకోకపోతే పరిస్థితి చాలా తీవ్రంగా ఉంటుంది. మొక్కై వంగనిది మానై వంగునా..!'

భళే భళే మామయ్య పిల్లల గురించి భళే చెప్పారు. నాకైతే మనల్ని కొట్టాలి, తిట్టాలి తప్ప మిగతావేవీ అర్థం కాలేదు..

పిల్లలు అల్లరి చేస్తున్నారని అంత పెద్ద నింద వేయడానికి ఈ పెద్దలకు ఎలా మనసొప్పిందో..! ఎప్పుడూ బుద్ధిగా ఉండాలంటే ఎలా? 'ఇంట్లో సైలెంట్‌గా ఉండాలి.. అరవకూడదు' అని నాన్న ఇంతింత కళ్లు చేసుకుని చెబుతారు. 'స్కూలుకెళితేనేమో.. క్లాసు రూంలో నిశ్శబ్దంగా ఉండాలంటారు. క్రమశిక్షణతో మెలగాలని టీచర్లు చెబుతారు. బయటికి వెళ్లి ఆడుకుందామంటే పక్కింటి మామ్మ వచ్చి 'ఏంటీ ఈ పాడు గోల.. మీ ఇళ్లల్లో ఆడుకోండి.. పోండి' అంటూ తరిమేస్తుంది. ఇంక మేమెప్పుడు అల్లరి చేస్తున్నాం..!

మాకు నచ్చిన చాక్లెట్లు, బిస్కెట్లు కొనివ్వరు.. ఆరోగ్యం పేరుతో మీకు నచ్చింది తినమంటారు. పప్పులు, కూరగాయలు పచ్చివే పెడతారు. రకరకాల వంటలు వండిపెడతారు. వాటి పేర్లు కూడా మాకు తెలియవు. అయినా నోర్మూసుకుని తినడం లేదా! ఎప్పుడో ఒకసారి పేచీ పెట్టి గట్టిగా అడిగామని పెంకిఘటాలు.. మొండిఘటాలు అంటారా? ఆ మాట అంటానికి మీకసలు మనసెలా వచ్చింది!

అమ్మా, నాన్న ఇద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు. నాన్నేమో బయటి పనులన్నీ చేస్తారు. అమ్మేమో.. స్కూలుకెళ్లేవరకు మమ్మల్ని



తయారుచేయడం.. టిఫిన్లు పెట్టడం, క్యారేజీ సిద్ధం చేయడం.. ఆఫీసుకు వెళ్లే వరకు బట్టలుతకడం, అంట్లు తోమడం చేస్తుంది. అప్పుడేగా ఆడవాళ్లు ఇంట్లోనూ, ఆఫీసులోనూ పనులు చేయాలా? అని అడిగాం. పక్కింటి వాళ్లతో బయట నవ్వుతూ మాట్లాడుతూ ఇంట్లోకి వచ్చి తిట్టుకుంటుంటేగా 'నచ్చని వాళ్లతో మాట్లాడడం ఎందుకు? అన్నది. నాన్న ఫోన్లో ఎవరినో తిడుతున్నప్పుడేగా ఆ మాటలకు అర్థం ఏంటని అడిగింది? నాకిష్టం లేకపోయినా బలవంతంగా అవి నేర్చుకో.. ఇవి నేర్చుకో.. ఆ డ్యాన్స్ చెయ్యి.. ఈ పాట పాడు అంటున్నప్పుడే కదా. మేం చేయమని చెప్పింది.. ఇలాంటివి అడుగుతామని పెద్ద మాటలు, పిచ్చి ప్రశ్నలు అంటారా! ఆకాశంలో విమానం ఎలా ఎగురుతుంది? రైలు పట్టాలపై ఎలా నడుస్తుంది? రాకెట్ డ్రైవర్లు ఎక్కడ ఉంటారు? కార్లు, స్కూటర్లు రివర్స్ తిప్పినట్లుగా విమానం, రైలు ఎలా తిప్పుతారు? పక్షికి ఇల్లు లేదా? ఆ కుక్కకు వాళ్ల అమ్మంటే భయం లేదా? మా కోడి పిల్లలన్నింటినీ పిల్లి తినేసింది. దానికి అన్నం ఎవరూ పెట్టరా? ఒకసారి గట్టిగా మాట్లాడమంటారు.. మరోసారి సైలెంట్‌గా ఉండమంటారు.. ఎందుకు? మా చిన్ని బుర్రలో ఇలాంటివి ఎన్ని ప్రశ్నలో.. వాటన్నింటికీ సమాధానం ఎవరు చెబుతారు? అదే పనిగా అడుగుతామని చికాకు తెప్పిస్తున్నామంటున్నారా?

సరదాగా కాసేపు అంటూ ఆఫీసు నుంచి ఇంటికి రాగానే మీరేమో టీవీకి అతుక్కుపోతారు. మేము కూడా అక్కడే ఉంటాంగా.. మీతో పాటే మేమూ.. ఆ సీరియల్‌లో ఏది మంచి, ఏది చెడో మాకెలా తెలుస్తుంది? అవి మమ్మల్ని అంతగా పాడు చేస్తున్నాయనుకుంటే మీరెందుకు చూస్తున్నారు? మమ్మల్ని చూడొద్దని మాత్రం చెబుతారు? పెద్దలను గౌరవించండని పదే పదే చెబుతారు. గౌరవం అంటే ఏంటని అడిగితే.. తల పట్టుకుంటారు. వివరంగా చెబితేనే కదా మాకు తెలుస్తుంది. అడిగిందల్లా కొనివ్వకూడదంటున్నారు? మేం అడిగేది మంచిదో కాదో మాకెలా తెలుస్తుంది! అసలు వాటిని కూడా పెద్దోళ్లే కదా తయారు చేస్తారు, పెద్దోళ్లే కదా, అమ్ముతారు?

ప్రతి పండగకి కొత్త బట్టలు కొనివ్వమంటాం. ఆట వస్తువులేవో అడుగుతాం. ఎంత అడిగినా కొనివ్వరేంటని అంటే తిడతారు. ఎందుకు తిడతారో అర్థం కాదు. స్కూల్లో ఫీజు కట్టలేదని టీచర్లు అడిగారని చెప్పినప్పుడు రెండు రోజులు స్కూలు మాన్పించేశారు. ఆ తరువాత కూడా ఫీజు ఇవ్వకుండా పంపించారు. అప్పుడు మా టీచరు మమ్మల్ని బయట నుంచోపెట్టారు. ఫ్రెండ్స్ అందరిముందూ అలా నుంచొంటే ఎంత బాధేసిందో.. మీమీద ఎంత కోపమొచ్చిందో.. ఫీజు కట్టనప్పుడు ఈ స్కూల్లో ఎందుకు చేర్పించారు? అని ఇంటికి రాగానే గట్టిగా అన్నామని అమ్మ తిట్టింది.. నాన్న కొట్టారు. అసలు ఫీజు కట్టని పరిస్థితి ఎందుకొచ్చిందో, ఖరీదైన వస్తువులు ఎందుకు కొనరో మాకెప్పుడైనా చెప్పారా?

ఇంటికి చుట్టాలొస్తే మా మీద చాలా చాలా గొప్పలు చెబుతారు. వాళ్ల ముందు ఆ పాట పాడమని, ఈ డ్యాన్స్ చేయమని అంటారు. కొత్తవాళ్ల ముందు చేయడం లేదని విసుక్కుంటారు. పెద్దలతో ఇలాగేనా ప్రవర్తించేది అంటూ కసురుకుంటారు. అంతా మీరు చేసి మమ్మల్ని అంటారెందుకు?

మేం పిల్లలం.. ప్రశ్నించేవాళ్లం.. మా రోజు ప్రశ్నతోనే మొదలవుతుంది. పొద్దున్నే ఎందుకు నిద్ర లేవాలి? బ్రష్ ఎందుకు చేయాలితో మొదలయ్యే మా ప్రశ్నలు అలా అలా సాగుతూనే ఉంటాయి. తర్కించడమే మాకు వచ్చు.. వివరిస్తే వింటాం.. ఆచరిస్తాం.. విసుక్కుంటే ఎలా? అందుకే మేం పిల్లలం.. అల్లరి చేస్తాం మళ్లీ మళ్లీ..

- అభినవ్

18న 'మసూద'

తిరువీర్, కావ్య కాంబినేషన్‌లో వస్తున్న సినిమా 'మసూద'. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. హారర్ డ్రామా కథ నేపథ్యంలో వస్తున్న ఈ చిత్రానికి సాయికిరణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర్ క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. పోస్టు ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 18న థియేటర్లలోకి వస్తుందని చిత్రబృందం ప్రకటించింది. పలాస 1978, జార్జిరెడ్డి సినిమాలతో నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు తిరువీర్. గంగోత్రి సినిమాలో బాలనటిగా మెరిసిన కావ్య కల్యాణ్ రామ్ ఈ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తుండటం విశేషం.

శివకార్తికేయన్ మావీరన్‌లో సునీల్

కోలీవుడ్ హీరో శివకార్తికేయన్ నటిస్తున్న తాజా చిత్రం మావీరన్. తెలుగులో 'మహావీరుడు' టైటిల్‌తో తెరకెక్కుతోంది. మడోన్నే అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. శంకర్ కూతురు అదితి శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కాగా ఈ చిత్రంలో టాలీవుడ్ కమెడియన్ సునీల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేస్తూ మేకర్స్ ఒక వీడియోను విడుదల చేశారు. టీంలోకి సునీల్‌గారికి స్వాగతం అంటూ మేకర్స్ స్పెషల్ వీడియోను ట్విటర్‌లో షేర్ చేశారు. కాని సునీల్ ఎటువంటి పాత్రలో కనిపించబోతున్నారన్నది ఇంకా తెలియదు. ఈ చిత్రాన్ని శాంతి టాకీస్ బ్యానర్‌పై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రానికి భరత్ శంకర్ మ్యూజిక్ డైరెక్టర్.

చాలాకాలంగా రష్మికపై సోషల్ మీడియా వేదికగా వివిధ అంశాలపై విమర్శలు వస్తున్నాయి. వాటికి సమాధానంగా రష్మిక తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ సుదీర్ఘమైన పోస్ట్‌ని షేర్ చేశారు.

నేను అందరికీ నచ్చాల్సిన పనిలేదు : రష్మిక

'గత కొన్ని రోజులుగా లేదా వారాలు, నెలలు, కొన్ని సంవత్సరాలుగా రెండు విషయాలు నన్ను బాగా ఇబ్బంది పెడుతున్నాయి. వాటికి నేను సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని భావిస్తున్నాను. నేను నా కోసం మాత్రమే మాట్లాడుతున్నాను. నిజానికి ఇది కొన్ని సంవత్సరాల క్రితమే చేయాల్సింది. నా కెరీర్‌ని ప్రారంభించినప్పటి నుంచి చాలామంది నన్ను ద్వేషిస్తున్నారు. విమర్శలు, నెగటివిటీతో ఇబ్బంది పెడుతున్నారు. నేను ఎంచుకున్న జీవితం ప్రత్యేకమైందని నాకు తెలుసు. నేను అందరికీ నచ్చాల్సిన పని లేదు. ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ అందరూ ఇష్టపడతారని నేను కచ్చితంగా అనుకోను. నేను మీకు నచ్చలేదంటే దానర్థం.. మీరు నాపై విమర్శలు చేయొచ్చని కాదు. నేను మాట్లాడని విషయాల గురించి నాపై విమర్శలు చేయడం నన్ను చాలా నిరుత్సాహపరుస్తుంది. అవి విన్నప్పుడు గుండె పగిలిపోయినంత బాధ కలుగుతోంది. చాలా కాలంగా దాన్ని పట్టించుకోకుండా ఉండిపోయాను. కానీ పరిస్థితి మరింత దిగజారిపోయింది. ఈ విషయాన్ని ఎత్తి చూపడం ద్వారా.. నేను ఎవరిపై గెలవడానికి ప్రయత్నించడం లేదు. నాపై వస్తున్న విమర్శల కారణంగా మనిషిగా నాలో ఎటువంటి మార్పు రావాలని కోరుకోవడం లేదు. మీ నిరంతర ప్రేమ, మద్దతు నన్ను ముందుకు నడిపించింది. అదే ఇంత ధైర్యాన్ని ఇచ్చింది' అని రాసుకొచ్చింది.

రష్మిక పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

యూట్యూబ్ పరిమితులపై అడివి శేష్ స్పందన



అడివి శేష్ ప్రధాన పాత్రలో నటించిన క్రైమ్ థ్రిల్లర్ చిత్రం 'హిట్-2'. శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ట్రైలర్ విడుదలయ్యి వారం రోజులు అవుతుంది. క్రైమ్ సీన్స్ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా టీజర్‌పై యూట్యూబ్ పరిమితులు విధించింది. దీంతో శేష్ స్పందించారు 'శైలేష్ కొలను సినిమా టీజర్ చూపించినప్పుడే ఇలాంటి ఓ రోజు వస్తుందని అనుకున్నా. అనుకున్నట్టుగానే వచ్చింది. ట్రెండింగ్ లిస్ట్ నుంచి మా సినిమా టీజర్‌ను యూట్యూబ్ తొలగించింది. టీజర్ విడుదలైన తర్వాత వరుసగా నాలుగు రోజుల పాటు మా వీడియో యూట్యూబ్ ట్రెండింగ్‌లో ప్రథమ స్థానంలో ఉంది. సడెన్‌గా దీన్ని తొలగించేసి...కేవలం 18 ఏళ్లు నిండిన వాళ్లు మాత్రమే చూసేలా పరిమితులు విధించారు. కాబట్టి ఇప్పుడు మీరు మా టీజర్ చూడాలనుకుంటే సైన్ ఇన్‌చేసి..18 ఏళ్లు నిండినవాళ్లు అని నిరూపించుకోవాల్సి ఉంటుంది.' అని ఆయన పేర్కొన్నారు. ఓ యువతి హత్యను ప్రధానంగా చేసుకుని నడుస్తున్న ఈ కథలో శేష్ హీరోగా, మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించారు.

డిసెంబరు 30న 'టాప్ గేర్'

ప్రస్తుతం వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆది సాయికుమార్ ఆదిత్య మూవీస్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై 'టాప్ గేర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి శశికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. అన్ని వర్గాల ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యే ఓ డిఫరెంట్ పాయింట్ టచ్ చేస్తూ రూపొందిస్తున్న ఈ సినిమాలో ఆది సాయికుమార్ టాక్సీ డ్రైవర్‌గా నటిస్తున్నారు. ఆది సాయికుమార్‌కు జంటగా రియా సుమన్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 30న విడుదల చేయబోతున్నట్టుగా మేకర్లు ప్రకటించారు. షూటింగ్ పూర్తయిందని, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇక త్వరలోనే మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఫైనల్లోకి పాకిస్తాన్

సెమీస్‌లో న్యూజిలాండ్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలుపు

13ఏళ్ల తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు..

సిడ్నీ: ఐసిసి టి20 ప్రపంచకప్ ఫైనల్లోకి పాకిస్తాన్‌జట్టు 13ఏళ్ల తర్వాత దూసుకెళ్లింది. బుధవారం జరిగిన తొలి సెమీస్‌లో పాక్ జట్టు 7వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తుచేసింది. కివీస్ నిర్దేశించిన 153పరుగుల లక్ష్యాన్ని కేవలం 3వికెట్లు మాత్రమే కోల్పోయి 19.1 ఓవర్లలో ఛేదించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్‌ను పాక్ పేసర్లు షాహిన్ షా అఫ్రిది, నసీమ్, రవూఫ్ పేస్ కట్టడి చేశారు. దీంతో న్యూజిలాండ్ జట్టు పవర్‌ప్లే 6 ఓవర్లు పూర్తయ్యేసరికి 2వికెట్లు కోల్పోయి 38పరుగులే చేయగల్గింది. ఆ తర్వాత ఫిన్ అలెన్(4) త్వరగా ఔటైనా.. డారిల్ మిచెల్(53) అర్ధసెంచరీకి తోడు కెప్టెన్ కేన్ విలియమ్సన్(46) రాణించడంతో న్యూజిలాండ్ జట్టు 16.2 ఓవర్లలో 117పరుగులు చేసింది. ఆ తర్వాత ధాటిగా ఆడే క్రమంలో కివీస్ వికెట్లనూ పోగొట్టుకొంది. దీంతో న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20ఓవర్లు ముగిసేసరికి నాలుగు వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. షాహిన్ షాకు రెండు, నవాజ్‌కు ఒక వికెట్ దక్కాయి. ఛేదనలో పాకిస్తాన్ ఓపెనర్లు బాబర్ ఆజామ్(53), మహమ్మద్ రిజ్వాన్(57) చెరో అర్ధసెంచరీతో కీలక ఇన్నింగ్స్ ఆడారు. వీరిద్దరూ రాణించడంతో పాకిస్తాన్ 12ఓవర్లు ముగిసేలోపు వికెట్ నష్టపోకుండా 102పరుగులు చేసింది. 12.4 ఓవర్‌లో బాబర్ ఆజామ్ ఔట్ కాగా.. మహమ్మద్ హారిస్(30) కూడా ఫర్వాలేదనిపించాడు. పాకిస్తాన్ జట్టు 19.1 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. బౌల్ట్‌కు రెండు, సాంట్నర్‌కు ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రిజ్వాన్‌కు లభించింది. భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య గురువారం జరిగే రెండో సెమీస్ విజేతతో పాకిస్తాన్ ఆదివారం టైటిల్‌కై తలపడనుంది. ఫైనల్ జరిగే ఎంసిజి వేదికపై పాకిస్తాన్ 1992లో వన్డే ప్రపంచకప్ టైటిల్‌ను తొలిసారి కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: అలెన్ (ఎల్‌బి)షాహిన్ షా 4, కాన్వె (రనౌట్)షాదాబ్ ఖాన్ 21, విలియమ్సన్ (బి)షాహిన్ షా 46, ఫిలిప్స్ (సి అండ్ బి) నవాజ్ 6, మిచెల్ (నాటౌట్) 53, నీషమ్ (నాటౌట్) 16, అదనం 6. (20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 152పరుగులు. వికెట్ల పతనం: 1/4, 2/38, 3/49, 4/117 బౌలింగ్: షాహిన్ షా 4-0-24-2, నసీమ్ షా 4-0-30-0, రవూఫ్ 4-0-32-0, వాసిం 2-0-15-0, షాదాబ్ 4-0-33-0, నవాజ్ 2-0-12-1.

పాకిస్తాన్ ఇన్నింగ్స్: రిజ్వాన్ (సి)ఫిలిప్స్ (బి)బౌల్ట్ 57, బాబర్ అజామ్ (సి)మిచెల్ (బి)బౌల్ట్ 53, హ్యారీస్ (సి)అలెన్ (బి)సాంట్నర్ 30, మసూద్ (నాటౌట్) 3, ఇఫ్తికార్ అహ్మద్ (నాటౌట్) 0, అదనం 10. (19.1 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 153పరుగులు. వికెట్ల పతనం: 1/105, 2/132, 3/151 బౌలింగ్: బౌల్ట్ 4-0-33-2, టిమ్ సౌథీ 3.1-0-24-0, ఫెర్గ్యూసన్ 4-0-37-0, సాంట్నర్ 4-0-26-1, ఇష్ సోథీ 4-0-26-0.

టీమిండియాకు కఠిన పరీక్ష

నేడు ఇంగ్లండ్‌తో రెండో సెమీస్

మ.1.30గం॥ల నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

ఆడిలైడ్: టి20 ప్రపంచకప్ రెండో సెమీఫైనల్ భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య గురువారం జరగనుంది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో ఇరుజట్లు బలీయంగా ఉండడంతో హోరాహోరీ మ్యాచ్ తప్పదు. ఈ క్రమంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బుధవారం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. జట్టు సన్నద్ధత, కూర్పుపై ప్రత్యేక శ్రద్ధ వహించామన్నాడు. టాప్ ఆర్డర్‌లో కేఎల్ రాహుల్, తాను ఓపెనింగ్ చేయనున్నామని, లోయర్ ఆర్డర్‌లో దినేశ్ కార్తిక్, అక్షర్ పటేల్ అంచనాలను అందుకోవడంలో విఫలమౌతున్నారన్నాడు. జింబాబ్వేపై పంత్ తడబాటుకు గురవ్వండతో కీపర్‌గా ఎవరిని తీసుకోవాలనేదానిపై తీవ్ర చర్చ నడుస్తోందని తెలిపాడు. దినేశ్ కార్తీక్‌కు తుది జట్టులో చోటు దక్కడం ఖాయమేనన్నాడు. జట్టులో అవసరాల దృష్ట్యా మార్పులు చోటు చేసుకొనే అవకాశముందని, దీనికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని సహచరులకు సూచన ఇచ్చాడు. లెఫ్ట్‌ఆర్మ్ ఆటగాళ్లకు చోటు ఇవ్వాలని భావిస్తున్నామని, గురువారం ఏం జరగబోతుందో ఇప్పుడే చెప్పలేనని రోహిత్ తెలిపాడు. ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ మీడియాతో మాట్లాడుతూ.. ఫైనల్లో పాకిస్తాన్ వర్సెస్ ఇండియా మ్యాచ్ జరగకుండా చూస్తామన్నాడు.

ఇండియా(అంచనా): రోహిత్(కెప్టెన్), కేఎల్ రాహుల్, కోహ్లి, సూర్యకుమార్, హార్దిక్, దినేశ్ కార్తీక్/రిషబ్ పంత్(వికెట్ కీపర్లు), అక్షర్ పటేల్, అశ్విన్, భువనేశ్వర్, షమీ, అర్ష్‌దీప్.

ఇంగ్లండ్(అంచనా): బట్లర్(కెప్టెన్, వికెట్ కీపర్), హేల్స్, బెన్ స్టోక్స్, బ్రూక్, లివింగ్‌స్టోన్, మొయిన్ అలీ, ఫిల్ సాల్ట్, సామ్ కర్రన్, క్రిస్ వోక్స్, ఆదిల్ రషీద్, మార్క్‌వుడ్/డేవిడ్ విల్లీ.

11 నుంచి 'నాగార్జున'లో రాష్ట్ర రెవెన్యూ క్రీడలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

ఆచార్య నాగార్జున యునివర్సిటీ వేదికగా ఈ నెల 11వ తేదీ నుంచి 13వరకు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 6వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు - 2022 నిర్వహిస్తున్నామని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు బొప్పరాజు వెంకటేశ్వర్లు బుధవారం మీడియాతో తెలిపారు. రెవెన్యూ శాఖలోని గ్రామ రెవెన్యూ సహాయకుని స్థాయి నుండి డిప్యూటీ కలెక్టరు స్థాయి వరకు దాదాపు 1200 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. ప్రతి రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహిస్తామని తెలిపారు. క్రీడా ఉత్సవాలను ఎపి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ, చీఫ్ కమిషనర్ జి సాయిప్రసాద్ ప్రారంభిస్తారన్నారు. ప్రత్యేక అతిథిగా పివి సింధు, ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడలు, యూత్ సర్వీసెస్ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.వాణి మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ పరిపాల శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా కలెక్టర్లు పాల్గొంటారని తెలిపారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68